NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, సోమవారం, 29-09-2025 సంపుటి : 17 సంచిక : 34, పేజీలు 12 వెల : 4/-
TELANGANA, Editor: GUNTOJU VISHNUMURTHY MONDAY 29, September 2025 Volume : 17 Issue : 34 PAGES-12 price : 4/-

## ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఆపుతావా?

రాహుల్‌గాంధీ తనను ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంలో ఉన్నాడు

ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వం

సీఎం సొంత గడ్డ నుంచే స్థానిక ఎన్నికల శంఖారావం

2లో..

## యుద్ధభూమిలోనూ..మైదానంలోనూ ఒకటే ఫలితం

– ప్రధాని మోదీ



ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ అదిరే విజయంతో టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. దాయాది దేశం పాకిస్థాన్‌తో జరిగిన నరాలు తెగే ఉత్కంఠ పోరులో భారత్ 5 వికెట్ల తేడాతో అపురూప విజయం సాధిం చింది. దీంతో భారత్ అభిమానుల్లో ఎక్కడలేని ఆనం దం నెలకొంది. కోట్ల మంది అభిమానులు ఈ విజ యం వేళ సంబరాలు నిర్వహించుకుంటున్నారు. చిరకాల ప్రత్యర్థిపై విజయం సాధించడంతో సామాన్యుని నుంచి మొదలు ప్రధాని వరకు భారత క్రికెటర్లపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఫైనల్లో పాక్‌ను భారత్ మట్టికరిపించడంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. యుద్ధభూమిలోనూ, మైదానంలోనూ ఒక్కటే ఫలితం అని పేర్కొన్నారు. "మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్' కనిపించింది.ఎక్కడైనా ఫలితం ఒక్కటే. ఇండియా గెలిచింది. భారత క్రికెటర్లకు అభినందనలు" అని పేర్కొన్నారు.

# భారత్‌కు విజయ తిలకం

**ఇది కదా మ్యాచ్ అంటే.. ఇలాంటి ఆట కదా అభిమానులు కోరుకునేది.. క్షణక్షణం ఉత్కంఠ.. ఓటమన్నదే ఎరుగకుండా జైత్రయాత్ర సాగిస్తున్న భారత్.. ఫైనల్‌లో ఓటమిపాలవుతుందా అన్న సందేహాలను పటాపంచలు చేసింది. దాయాది దేశం పాక్‌తో ఎప్పుడు మ్యాచ్ జరిగినా ఒక్కసారిగా పునకాలు తెచ్చుకునే భారత ఆటగాళ్లు.. ఫైనల్‌లో జూలు విదిలించారు. తక్కువ స్కోరే లక్ష్యమైనప్పటికీ కీలక వికెట్లు పడ్డ వేళ.. మోయలేని ఒత్తిడిని తట్టుకొని భారత బ్యాటర్లు విజృంభించారు. స్టేడియంలోని ప్రేక్షకులతోపాటు ప్రపంచవ్యాప్తంగా టీవీలకు, ఫోన్లకు అతుక్కుపోయిన అభిమానులు మునివేళ్లపై నిలుచుని మ్యాచ్‌ను ఆసాంతం చూసిన వేళ.. భారత్ మరోసారి దాయాది దేశాన్ని మట్టికరిపించింది. ఈ ఆసియా కప్‌లో మూడు సార్లు పాక్‌ను చిత్తు చేసి మనకు ఎదురేలేదని భారత్ మరోసారి ఘనంగా చాటిచెప్పింది. -నీలగిరివార్త**





**దుబాయ్:** చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్ ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. **తిలక్ వర్మ** (69లి: 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. శివమ్ దూబె (33: 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) చెలరేగాడు.

## ఆసియా కప్ ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించిన భారత్

ఆసియా కప్ ఫైనల్‌లో దాయాది జట్టు పాకిస్థాన్‌పై భారత్ మరుపురాని విజయం సాధించింది. 41 ఏళ్ల ఆసియా కప్ టోర్నీ చరిత్రలోనే తొలిసారి ఫైనల్‌లో తలపడ్డ ఇరుజట్లలో.. టీమ్‌ఇండియాదే ఆధిపత్యం. నరాలు తెగే ఉత్కంఠ పోరులో.. భారత్ 5 వికెట్ల తేడాతో గెలిచింది. తిలక్ వర్మ (69లి) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో భారత్ ఖాతాలో తొమ్మిదో ఆసియా కప్ టైటిల్ చేరింది. అయితే మ్యాచ్ అనంతరం భారత జట్టు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ట్రోఫీని తీసుకునేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. పాక్ మంత్రి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ఇస్తుండడమే ఇందుకు కారణం. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే టీమ్‌ఇండియా ఆటగాళ్లు డగౌట్‌కు చేరుకున్నారు. భారత్ ట్రోఫీని నిరాకరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో గ్రౌండ్‌కు తీసుకొచ్చిన ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. భారత ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే ఆనందంతో పరవశించారు. ఇక ట్రోఫీ గెలిచిన భారత్‌కు రూ. 21 కోట్ల ప్రైజ్ మనీ దక్కింది. ఆటగాళ్లు, సిబ్బందికి ఈ డబ్బులు దక్కనున్నాయి.



# ప్రపంచం గర్వించేలా.. ఫ్యూచర్ సిటీ

## భవిష్యత్ తరాల కోసమే నిర్మాణం ప్రపంచాన్నే ఇక్కడికి రప్పిస్తా...





### పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):** ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొ చ్చినట్లు మాట్లాడుతు న్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తనకు ఇక్కడ భూములు న్నందు వల్లే ఫ్యూచర్ సిటీ కడుతు న్నారని అంటున్నారని పేర్కొన్నారు. తన కోసం కాదు.. భవిష్య త్తు తరాల కోసమే ఫ్యూచర్ సిటీ అని వివరించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీడీఏ) కార్యాల యానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. "చంద్రబాబు, వైఎస్ఆర్ ముందు తరాల కోసం ఆలోచించారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయి. గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలి. చాలా మంది విదేశాలకు వెళ్లి వచ్చి అద్భుతంగా ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నాళ్లు న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ గురించి చెప్పుకొంటాం.. మనం కూడా అలా తయారు కావాలి కదా. నాకు పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా" "70 ఏళ్ల తర్వాత కూడా మన గురించి ప్రపంచం మాట్లాడుకునే పనులు చేయొద్దా? భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ? అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి చెన్నైకి బుల్లెట్ ట్రైన్(వయా అమరావతి)కి కేంద్రం ఒప్పుకొంది. ఇక్కడ 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది నా స్వప్నం. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయి. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటాం. ఈ విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడవద్దు. అభివృద్ధి పనుల వల్ల నష్టపోయేవారిని అన్నివిధాలా ఆదుకుంటాం. దక్షిణ భారతంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లేన్ల రోడ్డు వేయబోతున్నాం. ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ, స్కిల్ వర్సిటీలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. డిసెంబర్ నుంచి ముఖ్యమైన కార్యక్రమాలు ఎఫ్‌సీడీఏ నుంచే చేపడతాం. సింగరేణికి పదెకరాల భూమి ఫ్యూచర్ సిటీలో కేటాయిస్తాం. ఏడాది తిరిగే లోగా సింగరేణి కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



## రేవంత్ రెడ్డి అహంభావం వల్ల రూ.15,000 కోట్ల నష్టం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను, ప్రజలకు పడ్డ బకాయిలను బాకీ కార్డు ఉద్యమంతో గుర్తుచేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని షేక్‌పేట, సమత కాలనీలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ మైనారిటీ నేతలతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ 'కాంగ్రెస్ బకాయి కార్డు'లను ప్రజలకు అందించి, కాంగ్రెస్ మోసపూరిత పాలనను వివరించా రు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడు తూ.. ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ, తా ము చెప్పిన మాయమాటలను మరిచి పోతారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారన్నారు. అరచేతిలో స్వర్గం చూపించి ఓట్లు

-మిగతా 2లో

## ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):** దేశవ్యాప్తంగా పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద కేంద్రం దాదాపు 72,300 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. దీని కోసం రూ.2,000 కోట్ల ఖర్చు చేయనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.10,900 కోట్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఉచిత ఛార్జర్లను అందించే నిబంధనకు అంగీకరిస్తే ప్రభుత్వానికి చెందిన కార్యాలయాలు, రెసిడెన్షియల్ కాంప్లెక్సులు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు ఉన్న ప్రదేశాల్లో ఈవీ ఛార్జింగ్ పరికరాలపై 100 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. నగరాలు, హైవేల వెంట ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ప్రదేశాలలో ప్రభుత్వం సెటప్ ఖర్చులలో 80 శాతం, ఛార్జింగ్ పరికరాల ఖర్చులలో 70 శాతం సబ్సిడీని అందిస్తుంది. ఇది రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, బస్ డిపోలు, మెట్రో స్టేషన్లు, మునిసిపల్ పార్కింగ్ స్థలాలు, హైవే టోల్ ప్లాజాల వంటి ప్రదేశాలకు వర్తిస్తుంది. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) ఈవీ పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ల విస్తరణకు ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (పీఐఏ)గా పనిచేయనుంది. సబ్సిడీని రెండు దశల్లో ఇవ్వనునారు. నిబంధనలు, పనితీరు ప్రమాణాలను పూర్తి చేసిన తర్వాత నిధులు విడుదలవుతాయి. ఈ పథకంలో భాగంగా పది లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన పట్టణ కేంద్రాలు, స్మార్ట్ సిటీలు, మెట్రోతో అనుసంధానం ఉన్న పట్టణాలు, రాష్ట్ర రాజధానులు, అధిక జనసాంద్రత కలిగిన జాతీయ, రాష్ట్ర హైవేలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.





## బతుకమ్మకుంటకు వీహెచ్ పేరు..

### స్వయంగా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):**దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కబ్జాల నుంచి రక్షించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడిన అంబర్‌పేట బతుకమ్మకుంటను బతుకమ్మ పండుగ శుభ సందర్భంగా సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా కబ్జా కోరల్లో చిక్కుకుని చెత్త కుప్పలతో డంపింగ్ యార్డుగా మారి దుర్గంధం వెదజల్లుతున్న ఆ ప్రాంతం కేవలం వంద రోజుల్లో అత్యంత సుందరమైన కోనేరుగా రూపుదిద్దుకోవడం పట్ల సర్వత్రా ఆనందాలు వ్యక్తమవుతున్నాయి. సరిగ్గా బతుకమ్మ పండుగ శుభవేళ.. అత్యంత వైభవంగా రూపుదిద్దుకున్న బతుకమ్మకుంట నీటిలో ముఖ్యమంత్రి బతుకమ్మను వదిలి గంగమ్మ తల్లికి హారతి ఇచ్చి పూజ లు చేశారు.ఈ కుంటకు మాజీ ఎంపీ వీ. హను మంతరావు పేరు పెడుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. బతుకమ్మ కుంటను ప్రారంభిం చిన సందర్భంగా సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు.

## టీజీపీఎస్సీ గ్రూప్–2 ఫలితాలు విడుదల



**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):**గ్రూప్-2 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 783 పోస్టులకుగానూ ఎంపికైన 782 మంది జాబితాను వెల్లడించింది. ఒక్క పోస్టు ఫలితాన్ని పెండింగ్‌లో పెట్టింది. 2022లో గ్రూప్–2 నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ.. 2024 డిసెంబరులో రాత పరీక్ష నిర్వహించింది. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకుల జాబితాను వెల్లడించింది.

2లో

## 'లివ్-లెర్న్-వర్క్-ప్లే' అన్నీ ఒకేచోట.. :మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):** దిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూసేలా.. ప్రపంచంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ' ని అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. రంగారెడ్డి జిల్లా మీర్ ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ - 1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు ప్రణాళికాబద్ధమైన నగరం అనగానే అందరికీ చండీఘర్ గుర్తుకొస్తుందని.. రాబోయే రోజుల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ' గుర్తుకొస్తుందని చెప్పారు. 'లివ్-లెర్న్-వర్క్-ప్లే' అనే కాన్సెప్ట్‌తో పరిశ్రమలు, ఆసుపత్రులు, పాఠశాలలు, షాపింగ్ మాల్స్ అన్నీ ఒకేచోట ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. భావితరాల కోసం అందరం కలిసి వేస్తున్న పునాదే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ అని చెప్పారు. ఇది 'నెట్ జీరో కార్బన్ సిటీ' అని.. ఇక్కడ పచ్చదనం ఉంటుందని.. కాలుష్యం ఉండదని.. పరిశ్రమలు వస్తాయని తెలిపారు.

# ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఆపుతావా?

## నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి

### రాహుల్‌గాంధీ తనను ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంలో ఉన్నాడు

### ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వం

### సీఎం సొంత గడ్డ నుంచే స్థానిక ఎన్నికల శంఖారావం



**నాగర్‌కర్నూల్:సెప్టెంబర్28(నీలగిరివార్త):** కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం కుట్ర చేస్తోందని, నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఆల్మట్టి పనులు ఆపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో బీఆర్ఎస్ రోడ్‌షో నిర్వహించిన అనంతరం జరిగిన జనగర్జన బహిరంగసభలో మాట్లాడారు. ఆల్మట్టి నిర్మాణంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి నుంచే పోరాటం సాగిందన్నారు. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం రూ.70వేల కోట్లతో ఆల్మట్టి ఎత్తును 5 మీటర్లు పెంచేందుకు నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఇదే జరిగితే కృష్ణానది నుంచి పాలమూరుకు ఒక్క చుక్కనీరు కూడా రాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి పనులు ఆపాలని కోరారు. నల్లమల పులిగా గర్జిస్తారా? లేక పిల్లిలా ఇంట్లో కూర్చుంటారా? సీఎం రేవంత్ తేల్చుకోవాలన్నారు. అప్పుడే ఆయన నల్లమల పులో లేక నక్కో తేలుతుందని చెప్పారు. రాహుల్‌గాంధీ తనను సీఎం పదవి నుంచి ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంతో రేవంత్ గడుపుతున్నారనా న్నరు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద చేపట్టిన నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయని కేటీఆర్ చెప్పారు. ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి కాగా, మిగిలిన 10 శాతం పనులను సీఎం రేవంత్ రెండేళ్లు గడిచినా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఈ ప్రాజెక్టును ముట్టుకోవడం లేదన్నారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమా□ర్‌రెడ్డి, కేసీఆర్ వంటి నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఏనాడూ సీఎం రేవంత్ తరహాలో హీనంగా మాట్లాడలేదని కేటీఆర్ చెప్పారు. గుడ్లతో గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటూ గలీజు మాటలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రం దివాలా తీసిందని, కేన్సర్ పేషెంట్‌లా ఉందంటూ, తనను కోసినా రూపాయి రాదంటూ మాట్లాడటం ఆయన చిల్లర బుద్ధికి నిదర్శనమన్నారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే ఓడినా కేసీఆర్ గెలుస్తారని ఇక్కడి ప్రజలు అనుకున్నారని, రాష్ట్రమంతా ఇలాగే అనుకునే మోసపోయారని కేటీఆర్ చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. గత ఏడాది మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ దాడులు చేసి నోట్ల కట్టలు దొరికాయని వార్తలు వచ్చాయని, ఇప్పుడు ఈడీ, మంత్రి ఎవరూ నోరు విప్పడం లేదని చెప్పారు. దీనిని బట్టే కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని తెలుస్తోందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సభలో ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి, జైపాల్‌యాదవ్, పట్నం నరేందర్‌రెడ్డితో పాటు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు చెరువులు,మూసీ గొప్పవరం

## సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):** మారిన వాతావరణ పరిస్థితుల వల్లే పలు నగరాల్లో కుండపోత వర్షాలు పడుతున్నాయని, హైదరాబాద్‌లోనూ అకస్మాత్తుగా వర్షాలు కురుస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నగరంలో 2 సెం.మీ వర్షం పడితే అస్తవ్యస్థం అవుతోందన్నారు. వరద నీటిని నియంత్రించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరముందన్నారు. అంబర్‌పేటలో 14.16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బతుకమ్మ కుంటను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కుంట వద్దకు చేరుకున్న సీఎంకు మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. కబ్జాకు గురైన బతుకమ్మకుంటలో ఆక్రమణలు తొలగించిన హైడ్రా.. రూ.7.15 కోట్ల వ్యయంతో చెరువును పునరుద్ధరించింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైడ్రాపై రూపొందించిన పాట ను సీఎం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కనుమరుగైన బతుకమ్మకుంటను పునరుద్ధరించిన హైడ్రాను అభినందించారు."హైడ్రా ఆలోచన చేసినప్పుడు ప్రారంభంలో నన్ను విమర్శించారు. ఒక గొప్ప పనికి శ్రీకారం చుట్టినప్పుడు విమర్శలు సహజం. హైదరాబాద్‌కు చెరువులు, మూసీ నది గొప్పవరం. కానీ, చెరువులు, మూసీ నది కబ్జాకు గురై వరద సమస్య పెరిగింది. మూసీ అంటే.. మురికికూపం అన్నట్లుగా తయారైంది. మూసీ పరివాహకంలోని పేదల పట్ల నాకు అవగాహన, సానుభూతి ఉంది. పేదలకు మేలు చేయాలనే



భావిస్తాను కానీ, నష్టం చేసే వ్యక్తిని కాదు. పేదల జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తున్నాం. మీరంతా సహకరిస్తేనే.. మీరు, మేము కోరుకున్నది సాధ్యం అవుతుంది. హైటెక్ సిటీ ప్రాంతంలో తుమ్మడికుంట కూడా ఆక్రమణకు గురైంది. తెలిసో ..తెలియకో.. హీరో నాగార్జున చెరువున్న భూమిలో కన్వెన్షన్ హాల్ కట్టారు. హైడ్రా కూల్చిన తర్వాత, వివరాలు చెప్పిన తర్వాత నాగార్జున వాస్తవం గ్రహించారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# రేవంత్ రెడ్డి అహంభావం వల్ల రూ.15,000 కోట్ల నష్టం

-మొదటి పేజీ తరువాయి

దండుకున్న కాంగ్రెస్, 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి 700 రోజులైనా ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి, ఇప్పటికి ఒక్కో మహిళకు రూ.55,000 బాకీ పడ్డారని అన్నారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇవ్వకుండా ఒక్కొక్కరికి రూ.44,000 బాకీ ఉన్నారని తెలిపారు. అలానే విద్యార్థులకు స్కూటీ ఇవ్వలేదు కానీ, రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మోసాలన్నిం టినీ గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. దారుణం గా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో చెంప పెట్టు లాంటి సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజలను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే అద్భుత అవకాశం జూబ్లీహిల్స్ ప్రజలకు వచ్చిందన్నారు. ఇప్పుడు బుద్ధి చెప్పకపోతే మరో మూడేళ్లపాటు వారి అరాచకాలకు అడ్డే ఉండదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాగంటి గోపినాథ్ సతీమణి సునీతను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. 'ఫ్రజెంట్ సిటీ' వరదలతో మునుగుతుంటే, దోమలతో జనం ఇబ్బందులు పడుతుంటే, 'ఫ్యూచర్ సిటీ' కడతానని సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవిష్యత్ తరాలే ఫ్యూచర్ సిటీని అద్భుతంగా నిర్మించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉన్న మెట్రోను రద్దుచేసి జనం లేని ఫ్యూచర్ సిటీకి కొత్త మెట్రో కడతాననడం రేవంత్ రెడ్డి చావు తెలివితేటలకు నిదర్శనమని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో పారిశుధ్య పనులు రోజూ జరిగేవని.. ఇప్పుడు చెత్త తీసేవారే కరువయ్యారని తెలిపారు. మురుగునీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. కరెంట్ కోతలు మళ్లీ మొదలయ్యాయని పేర్కొన్నారు.రేవంత్‌రెడ్డి చేతకానితనం, మితిమీరిన అహంభావం కారణంగా రాష్ట్ర అభివృద్ధి గాడి తప్పిందని, పౌరులపై మెట్రో రైల్వే ఎల్అండ్‌టీ సంస్థ కోసం తీసుకుంటామన్న ప్రభుత్వం నిర్ణయం వలన రూ.15,000 కోట్ల భారం పడిందని కేటీఆర్ 'ఎక్స్'లో ఆరోపించారు. తన రియల్ ఎస్టేట్ అవసరాల కోసం, ఉనికిలో లేని ఫోర్త్ సిటీ వైపు మళ్లించే నెపంతో, ఏకపక్షంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్‌ను రద్దు చేశారని తెలిపారు. మేడిగడ్డ వద్ద అక్రమ కేసులు పెడతామని ఎల్అండ్‌టీ వంటి భారీ కార్పొరేట్ సంస్థను బెదిరించారని.. ఇది కేవలం తన రాజకీయ ప్రయోజనాలు, కమీషన్ల కోసమే అని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ చేతకానితనం వల్లే రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోయిందని.. ఆరోగ్యశ్రీ పథకం స్తంభించిందని తెలిపారు.

# 'ఫ్యూచర్‌సిటీ' భవనానికి సీఎం శంకుస్థాపన



**కందుకూరు:సెప్టెంబర్28(నీలగిరివార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్‌సిటీ కార్యాచరణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీ డీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థా పన చేశారు. 15 వేల చదరపు అడుగుల్లో రూ.20 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా నాలుగు నెలల్లో ఈ నిర్మాణం పూర్తికానుంది. అనంతరం ఫ్యూచర్‌సిటీలో జరిగే అభివృద్ధి పనులు, లేఅవుట్లు, పరిశ్రమలకు ఎఫ్‌సీడీఏ అధికారులు అనుమతులివ్వనున్నారు. 765 చదరపు కి.మీ.విస్తీర్ణం, 56 రెవెన్యూ గ్రామా లు, మూడు శాసనసభ నియోజకవర్గాలు దీని పరిధిలో ఉన్నాయి. హైదరాబాద్‌పై జనా భా ఒత్తిడిని తగ్గించడం, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తోం ది. ప్రపంచబ్యాంకు, జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ(జైకా)లు అభివృద్ధిలో భాగ స్వాములవుతున్నాయి. మరోవైపు రావిర్యాల-ఆమనగల్ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1కు సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ చేశారు.

# మూసీ నదికి తగ్గిన వరద ఉద్ధృతి.. తేరుకుంటున్న ఎంజీబీఎస్





**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):** మూసీ నదికి వరద ఉద్ధృతి తగ్గింది. దీంతో నెమ్మదిగా ఎంజీబీఎస్ తేరుకుంటోంది. ఇక్కడికి వచ్చే మార్గంలోని శివాజీ బ్రిడ్జి, ఎంజీబీఎస్‌లోని ప్లాట్‌ఫాం 56, 58, 60 వద్ద బురద భారీగా పేరుకుపోయింది. దీన్ని తొలగించేందుకు ఆర్టీసీ సిబ్బంది శ్రమిస్తున్నారు. బురద శుభ్రం చేసిన తర్వాత మధ్యాహ్నం నుంచి ఇక్కడికి బస్సులను అనుమతించే అవకాశం ఉంది.పలు ప్రాంతాల నుంచి జిల్లాలకు ఆర్టీసీ.. బస్సులు నడుపుతోంది. ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని ఆర్టీసీ సిబ్బంది సూచిస్తున్నారు. ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ నుంచి జిల్లాలకు బస్సులు నడుస్తున్నాయి. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు పికప్ పాయింట్ల వద్దకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.

# టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాలు విడుదల

**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):** తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలు విడుదలయ్యాయి. ఆదివారం (సెప్టెంబర్28) మధ్యాహ్నం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. 783 పోస్టులకు 782మంది ఎంపిక య్యారు. ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదు. గ్రూప్-2 అబ్బాయిలలో 1.హర్ష వర్ధన్, 2.?సచిన్, 3.మనోహర్ రామ్, 4.శ్రీరామ మధు, 5.ప్రీతం రెడ్డి టాపర్స్‌లో నిలవగా.. అమ్మాయిలలో 1.వినిషా రెడ్డి, 2.?సుస్మిత, 3.?శ్రీవేణి, 4.శ్రీలత, 5.?స్నేహ నిలిచారు.గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 జనవరి 18నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు... దాదాపు నెలరోజుల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించింది. 5,51,855 మంది దరఖాస్తు చేసుకోగా




పరీక్షలు దాదాపు మూడుసార్లు వాయిదా పడ్డాయి. చివరకు గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో.. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏర్పాటు చేసిన 1,368 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించింది. ఆ పరీక్షా ఫలితాలు కొద్ది సేపటి క్రితం విడుదలయ్యాయి.

# యువతిని ప్రేమిస్తున్నాడని యువకుడిని కొట్టి చంపారు

**హైదరాబాద్:సెప్టెంబర్28(నీలగిరివార్త):** జగిత్యాల జిల్లా సారంగా పూర్ మండలం రేచపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గ్రామానికి చెందిన ఎదురుగట్ల సతీశ్ (29) అదే కాలనీకి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నానని, ఆమెను పెళ్లి చేసుకునేం దుకు ఎవరూ రావొద్దని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ విషయంపై యువతి కుటుంబ సభ్యులు సతీశ్‌ను పలుమార్లు వారించారు. అయినా అతడిలో మార్పు రాలేదు. ఈ క్రమంలో శనివారం రాత్రి 8గంటలకు సతీశ్‌కు, యువతి కుటుంబ సభ్యులకు గొడవ జరిగింది. యువతి కుటుంబ సభ్యులు కర్రలతో సతీష్‌పై దాడి చేయగా, మృతిచెందాడు.



# శ్రీవారి సన్నిధిలో.. గరుడ రక్షక్ ట్యాగ్!

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మొదటిసారిగా 'డిజిటల్ జియో ట్యాగ్'ను పోలీసులు అందుబాటులోకి తెచ్చారు. గతంలో పిల్లలు, వృద్ధులు తప్పిపోతే వారిని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేలా చేతికి సాధారణ ట్యాగ్ కట్టేవారు. ఈసారి వారి వివరాలను గరుడ రక్షక్ యాప్‌లో జియో ట్యాగ్ చేసి సులువుగా గుర్తించేలా చేస్తున్నారు.



నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
సోమవారం
29.09.2025




# కొత్త జంటకు ఎంపీ వద్దిరాజు దంపతుల ఆశీర్వాదం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 28:**

ఖమ్మం జిల్లా సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ కుమారి దంపతుల ప్రథమ పుత్రుడు ఆకుతోట అన్వేశ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం సాయంత్రం జరిగింది. మేడ్చల్ జిల్లా వాసి ఎద్దుల సునీల్‌రెడ్డి, భారతిరెడ్డి దంపతుల ప్రథమ పుత్రిక విదితారెడ్డితో మియాపూర్‌లోని సునీల్‌రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ నిశ్చితార్థానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు హాజరై ఆశీర్వదించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాదుల సారంగపాణితో పాటు ఇరు కుటుంబాల సన్నిహితులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.



# ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయండి

## భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఘన నివాళి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 28:**

దేశానికి నిరుద్యోగ సమస్య పెను సవాలుగా మారిందని ఇటువంటి పరిస్థితుల్లో భగత్సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టాన్ని రూపొందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యకు తగిన ఉపాధి అన్నది పోయి అసలు ఉపాధే కరువైందని దేశ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కోట్లాది మంది -యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. భగత్సంగ్ 118వ జయంతిని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో -నిర్వహించారు. భగత్సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం నిరంతరం మననం చేసుకోవడంతో పాటు యువత భగత్సంగ్ను స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలన్నారు. 23 ఏళ్లకే దేశం కోసం ప్రాణాన్ని తృణప్రాయంగా భావించిన భగత్ సింగ్ -యువతకు ఆదర్శం కావాలన్నారు. దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని నిరుద్యోగం, మత ఉన్మాదం, పెరుగుతున్న కార్పొరేటీకరణ, ఆర్థిక అంతరాలు ఇబ్బందికరంగా మారాయన్నారు. వీటిపై యువత పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పాలక వర్గాలు కేవలం ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయి తప్ప యువ -శక్తిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించడం లేదని రామకృష్ణ ఆరోపించారు. ప్రభుత్వం రంగం వట్టిపోయి ప్రైవేటు రంగం దిన దిన ప్రవర్ధమానమవుతున్న దశలో యువత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వలసలు పెరిగిపోతున్నాయని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వట్టిపోతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమరశీల పోరాటాలు మాత్రమే పరిష్కారం చూపగలవని రామకృష్ణ తెలిపారు. సమరశీల పోరాటాలకు "యువతను సన్నద్ధం చేయడమే భగత్సింగ్కు ఇచ్చే సరైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మద్దోజు శ్రవణ్ కుమార్, మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, మామిడాల కిరణ్, ఆముదాల వెంకన్న, రఫీ, వీరబాబు, అజయ్, సూరి, ఖాసీం, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# వేములవాడలో ప్రభుత్వ విప్ కుమారుడి వినూత్న సేవా కార్యక్రమం

## శాలువలను గౌన్లుగా మలిచి నిరుపేద చిన్నారులకు పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు వివిధ సందర్భాల్లో ఆది శ్రీనివాస్‌కు వచ్చిన శాలువలను "హొనర్ టూ హ్యూమానిటీ పేరుతో చిన్నారుల కోసం గౌన్లుగా కుట్టించి పంపిణీ చేయడం జరిగింది. వేములవాడ పట్టణంలోని పలు కాలనీలలో జరిగిన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఆది శ్రీనివాస్ పాల్గొని గౌన్లను పంపిణీ చేశారు ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి వచ్చిన శాలువలను గౌన్లుగా మలిచి పంపిణీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. మా కుమారుడు ఆది కార్తీక్ ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టామని వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆది కార్తీక్‌ను అభినంది స్తున్నామని అన్నారు. గౌరవార్థం వచ్చిన శాలువలను సేవాభావంతో గౌన్లుగా మలిచి పంపిణీ చేయడం సంతోషంగా ఉందని వీటిని తయారు చేసే ప్రక్రియలో పలువురికి ఉపాధి లభిస్తోందని శాలువలు ఉపయోగంలోకి రావడం పట్ల తృప్తి కలుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకెళ్తామని, ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు



# భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## విప్లవ ఉద్యమాలకు దిక్సూచి భగత్ సింగ్

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 118వ జయంతి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 28,**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని రానాపూర్ గ్రామంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య రంగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. పన్నెండేళ్ళకే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవపోసన పట్టి 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క అని అన్నారు ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని ఆయన పేర్కొన్నారు జలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ. ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా



తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించుతున్నదని. విద్యను సైతం కాషాయీకరణ చేస్తూ అమరుల త్యాగాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నదని ద్వజమెత్తారు మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత విద్యార్థులు అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**బోనకల్, నీలగిరి వార్త, సెప్టెంబర్-28:**

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలం నారాయణపురం వద్ద మధిర నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రూ. 333 లక్షల వ్యయంతో రావినూతల నుండి చిన్నబీరవల్లి వయా నారాయణపురం బీటీ రోడ్ నిర్మాణ పనులకు, తూటికుంట్ల ఎస్సీ కాలనీలో రూ. 66 లక్షల వ్యయంతో నిర్మించే అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు, చింతకాని మండలంలో రూ. 695 లక్షల వ్యయంతో మత్కేపల్లి నుండి తిర్లాపురం రోడ్డు పునర్నిర్మాణం పనులు, నాగిలిగొండ ఎస్సి కాలనీలో 85 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, పాతర్లపాడు ఎస్సి కాలనీలో 85 లక్షల వ్యయంతో లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, కోమట్లగూడెం ఎస్సి కాలనీలో 70 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, తిమ్మినేనిపాలెం ఎస్సి కాలనీలో 62 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, చింతకాని ఎస్సి కాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మత్కేపల్లి ఎస్సి కాలనీలో 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, నరసింహాపురం ఎస్సి కాలనీలో 18 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రైల్వే కాలనీ నాగులవంచ లో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, తిమ్మినేనిపాలెం లో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులకు, ముదిగొండ మండలంలో వల్లపురం ఎస్సి కాలనీలో 63.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, గోకినేపల్లి ఎస్సి కాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వల్లభి ఎస్సి కాలనీలో 41.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, సువర్ణాపురం ఎస్సి కాలనీలో 34 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, చిరుమర్రి లో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, మధిర మండలంలో సిరిపురం ఎస్సి కాలనీలో 170 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, నిధానపురం ఎస్సి కాలనీలో 88 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మహాదేవపురం ఎస్సి కాలనీలో 142 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రాయపట్నం లో





20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, నిధానపురం, మాటూరు-1, మాటూరు-3 లలో 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన కేంద్రాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన, మహాదేవపురం లో 36 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఏడి అగ్రికల్చర్ విజయ్ చందర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల్లో కాజ్ వే లు పునరుద్ధరిస్తాం

## ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



చోడవరం నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వానలు వరదలకు విజయరామరాజుపేట కొట్టుకుపోయిన కాజ్ వే పనులు ఐదు రోజుల్లో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు మీడియాకు తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ. 17 లక్షలతో యుద్ధ ప్రాతిపదికన టెండర్లు ఖరారు చేసి తక్షణమే పనులు ప్రారంభించామని, ఐదు రోజుల్లో వినియోగంలోకి రావచ్చునని తెలియజేశారు. వడ్డాది కాజ్ వే మరమ్మత్తులకు రూ. 7 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం వడ్డాది - నర్సీపట్నం రోడ్డులో వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. విజయరామరాజుపేట వద్ద తాచేరు నదిపై కాజ్ వే ను యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయగలమని స్పష్టం చేశారు.

# భక్తుల దర్శన సౌకర్యార్థం భీమేశ్వరాలయం లో చేస్తున్న అభివృద్ధి పనుల పరిశీలించిన ఆది శ్రీనివాస్

**నీలగిరి వేములవాడ వార్త వేములవాడ**



వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ సమయం లో భక్తులకు స్వామి వారి దర్శన సౌభాగ్యం భీమేశ్వరాలయంలో అందించాలనే ఉద్దేశం తో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర ఆలయం వీఐపీ రోడ్ పార్కింగ్ స్థలాలు మరియు ఇతర ప్రాంతాలను సమీక్షించి, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు ఆది శ్రీనివాస్ శ్రీ భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న వసతి సౌకర్యాలు, షెడ్లు, శంకరమఠంలో నిర్మిస్తున్న అభిషేకం మరియు కళ్యాణ మండపాలు, క్యూలైన్లు, కౌంటర్లు మరియు ఇతర సౌకర్యాల గురించి అధికారులతో కూలంకషంగా చర్చించారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వేద పాఠశాల ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేస్తున్న వసతులపై సమీక్ష నిర్వహించారు.

నీలగిరివార్త

## సంపాదకీయం

# తెలంగాణను కన్నతల్లి బీఆర్ఎస్

ఏండ్ల తరబడి పురిటి నొప్పులు భరిస్తూ, ప్రాణాలకు తెగించి మరీ బీఆర్ఎస్ ప్రసవించిన బిడ్డ తెలంగాణ. బిడ్డకు తల్లిని మించిన సంరక్షకులు లేనట్టే, తెలంగాణకు బీఆర్ఎస్‌ను మించిన రక్షకులు లేరన్నది చరిత్ర నిరూపించిన సత్యం. ఎలాగంటే, ఆరు దశాబ్దాల పాటు అన్య పార్టీల పాలనలో అట్టడుగున ఉన్న 'చీకటి వెలుగుల ఆకలి తెలంగాణ' నవ వసంతాల బీఆర్ఎస్ పాలనలో 'వెలుగుల అన్నపూర్ణ'గా భారతాగ్ర రాష్ట్రాల సరసన తలెత్తుకు నిలబడటమే అందుకు నిలువెత్తు నిదర్శనమంటున్నారు ఆర్థికవేత్తలు. బీఆర్ఎస్ పాలనలో వివిధ రంగాల్లో తెలంగాణ 100 శాతం నుంచి 400 శాతం వరకు వృద్ధి సాధించింది.భివృద్ధి, సంక్షేమాలను రెండు పట్టాలుగా నిర్మించి, వాటిపై 'వందే తెలంగాణ' అని కూత పెట్టిస్తూ ప్రగతి రైలును పరుగులు పెట్టించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్. తత్కారణంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రెండో ప్రాంతంగా తెలంగాణను గుర్తించారు ప్రగతి పరిశోధకులు. అందుకు మేమే సాక్షులమంటున్నాయి ఆర్‌బీఐ, నీతిఆయోగ్ నివేదికలు. అలా బీఆర్ఎస్ పాలనలో శుక్లపక్ష చంద్రునిలా దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ రెండేండ్ల పాలనలోనే కృష్ణ పక్ష చంద్రునిలా నానాటికీ దిగజారుతుండటాన్ని చూశాక ఇప్పుడు వెనక్కి తిరిగి ఆత్మవిమర్శ చేసుకుంటున్నారు ప్రజలు.వాళ్ల ఊకదంపుడు ఉపన్యాసాలను, అబద్ధపు హామీలను, కూలీ ఇచ్చి వాళ్లు చేయించుకునే మీడియా ప్రచారాలను నమ్మి, ఆశపోతులకు అధికారమిస్తే అభివృద్ధి సంగతి దేవుడెరుగు.. ఉన్న ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు తెగనమ్మి, లక్షల కోట్ల అప్పులను తమ నెత్తిన పెడుతారని కేంద్రంలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పాలన ద్వారా తెలిసిందంటున్నారు ప్రజలు. బీఆర్ఎస్‌ను జారవిడుచుకోవడం తల్లిని కోల్పోవడమేనంటూ ఇప్పుడు వాపోతున్నది తెలంగాణ.అతి స్వల్పకాలంలో ఇంతటి అభివృద్ధిని ఎలా సాధించగలిగారు కేసీఆర్? దేశవ్యాప్తంగా తలెత్తిన ఈ ప్రశ్నకు రాజకీయ పరిశీలకులు చెప్తున్న జవాబిది. నాయకుడికి కేవలం ప్రజల పట్ల ప్రేమ ఉంటే చాలదు. వాళ్ల సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్ర ప్రగతి కోసం ఏం చేయాలో స్పష్టమైన జ్ఞానం కూడా కావాలి. నిరంతర పరిశీలన, అధ్యయనాల వల్లనే నాయకుడికి జ్ఞానపుష్టి కలుగుతుంది. కానీ, నేడు రాబోయే ఎన్నికల గురించి ఆలోచించే రాజకీయ వ్యాపారులే తప్ప, భావితరాల భవితవ్యం కోసం అధ్యయనం చేసే రాజనీతిజ్ఞులే కరువయ్యారు. 'వేలాది మందిలో ఎవడో ఒకడు జ్ఞానసిద్ధికి యత్నిస్తాడు.

అట్టి జ్ఞానార్థుల్లోనూ ఎవడో ఒకడు సత్యాన్ని యథాతథంగా గ్రహించగలుగుతాడు' అంటున్నది భవవద్గీత (గీత 7-3). అరుదైన అలాంటి జ్ఞానశ్రేష్ఠుల్లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అగ్రగణ్యులు. వివిధ దేశాల పరిశీలన, నిరంతర అధ్యయనాల వల్లనే తెలంగాణల ప్రగతికి సుస్థిర పునాదులను నిర్మించి చరితార్థులయ్యారు కేసీఆర్. 'నీళ్లు ఎక్కడో, అభివృద్ధి అక్కడ!' అన్న చారిత్రక అనుభవాన్నిబీ వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు ప్రగతి రథానికి రెండు చక్రాలన్న చారిత్రక సత్యాన్ని గ్రహించిన కేసీఆర్ తొలుత ఆ దిశగానే తమ కృషిని ప్రారంభించారు.మిషన్ కాకతీయ పేరిట కాకతీయుల కాలం నాటి చెరువుల పునరుద్ధరణ, కాళేశ్వరం పేరిట ప్రపంచైక భారీ ఎత్తిపోతల పథకం ద్వారా 100 శాతానికి పైగా సాగు, తాగునీటిని విస్తరింపజేసి వ్యవసాయాభివృద్ధికిబీ ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ, వేలాది గురుకులాలు, ఎడ్యుకేషన్ హబ్‌ల ద్వారా విద్యాభివృద్ధికిబీ ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ, జిల్లాకో మెడికల్ కళాశాల ద్వారా వైద్యాభివృద్ధికిబీ విస్తృత మౌలిక వసతుల కల్పన, 'టీ పాస్-ఐపాస్' విధానం ద్వారా పారిశ్రామికాభివృద్ధికిబీ ఐటీ హబ్‌ల ద్వారా సాంకేతిక విద్యాభివృద్ధికి దృఢమైన పునాది నిర్మించారు తెలంగాణ పిత కేసీఆర్.గొలుసుకట్టు చెరువుల ద్వారా వాన నీటిని వృథా పోకుండా, ఎత్తు నుంచి పల్లపు ప్రాంతాలకు సాగు, తాగునీటినందించి చరితార్థులయ్యారు కాకతీయులు. అలాగే నదీజలాలను వృథాగా పోనివ్వకుండా గొలుసుకట్టు రిజర్వాయర్ల ద్వారా పల్లపు ప్రాంతం నుంచి 1,600 అడుగుల ఎత్తున గల గ్రామాల దాకా 1,530 కిలోమీటర్ల దూరం వరకు గోదావరి జలాలను ప్రవహింపజేసి అభినవ భగీరథునిగా చరితార్థులయ్యారు కేసీఆర్. ఇంతటి బృహత్తర ప్రాజెక్టును నిర్మించడం మాట అటుంచి.. తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతల్లో ఏ ఒక్కరూ కనీసం దాన్ని ఊహించలేరని చెప్తున్నారు తెలంగాణ ప్రజలు.ఇలా తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి దృఢమైన పునాదిని రూపొందించడమే గాక, అపూర్వ ఆధ్యాత్మిక శిల్పకళా క్షేత్రం యాదగిరిగుట్ట, ఎడ్యుకేషన్ హబ్, ఐటీ హబ్, సుందర, కళాత్మక సచివాలయం, అద్భుతమైన అంబేద్కర్ విగ్రహాలను తెలంగాణ తల్లికి చిరస్మరణీయ ఆభరణాలుగా సమర్పించారు కేసీఆర్. అంతేకాదు, బీజేపీ పాలనలో పుల్వామా, పహల్గాం వంటి ఉగ్రవాద విధ్వంసాలు, పలు మత ఘర్షణలతో మన దేశం కల్లోల భారతం కాగా, బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఉగ్ర విధ్వంసం గాని, మత ఘర్షణకు గాని తావులేని ప్రశాంత రాష్ట్రంగా విరాజిల్లింది తెలంగాణ. బీజేపీ హయాంలో ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా రాజధాని ఢిల్లీ తలవంచుకుంటే, బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'గా తలెత్తుకు నిలిచింది. దటీజ్ బీఆర్ఎస్. దటీజ్ కేసీఆర్.ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్.. 'రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చి వెళ్లింది' అంటూ అనుకూల మీడియా ద్వారా హోరెత్తిస్తున్నది. అది పచ్చి అబద్ధమని పార్లమెంట్ స్పష్టం చేసింది. 2014 నుంచి 2024 మార్చి వరకు తెలంగాణ అప్పులెన్ని? పెరిగిన ఆస్తులెన్ని? అంటూ ఎంపీ రఘునందన్‌రావు అడిగిన ప్రశ్నకు పార్లమెంట్ ఈ విధంగా జవాబిచ్చింది. 'తెలంగాణ అప్పులు మొత్తం రూ.3.50 లక్షల కోట్లు. అందులో కొత్తగా రేవంత్ సర్కార్ చేసిన అప్పు రూ.40 వేల కోట్లు పోను, కేసీఆర్ సర్కార్ చేసిన అప్పు రూ.3.10 లక్షల కోట్లు మాత్రమే.బీఆర్ఎస్ హయాంలో పెరిగిన ఆస్తులు 4.15 లక్షల కోట్లు' అని. అయితే, రెండేండ్లలో రూ.2 లక్షల కోట్ల అప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీ పదేండ్లలో రూ.3.10 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిన బీఆర్ఎస్ వైపు వేలెత్తిచూపడం విడ్డూరమంటున్నారు తెలంగాణ ప్రజలు. అంతేకాదు, పున్నమి చంద్రునిలో మచ్చల్ని లెక్కించి, వెక్కిరించాలన్న వక్రబుద్ధితో కాళేశ్వరంపై కమిషన్లు వేసి, విచారణలు చేసి వాటికి సాక్ష్యాలను సృష్టించే పనిలో బిజీ బిజీగా ఉన్నారు కాంగ్రెస్, బీజేపీ నేతలు. కేసీఆర్ మీదే కాదు, తమకు రాజకీయ లబ్ధి కలుగుతుందనుకుంటే కాకతీయులు, కాటన్ దొరల మీద కూడా విచారణ కమిషన్లు వేసేందుకు వెనుకాడని పార్టీలు కాంగ్రెస్, బీజేపీ.ఇలాంటి రాజకీయ కాలుష్య సమయంలో మంచేదో, చెడేదో సహేతుకంగా వివరిస్తూ, ప్రగతి మార్గాన పయనించేలా ప్రజలను చైతన్యపరచాల్సిన మేధావులు, మీడియా పెద్దలు ఏటివెంట కొట్టుకెళ్లే నిర్జీవపు కొయ్య మొద్దుల్లా అధికార ప్రవాహం వెంట కొట్టుకుపోతున్నారు. కాబట్టి, తెలంగాణ ప్రజలారా, సామాజిక శ్రేయోభిలాషులారా దయచేసి ఆలోచించండి. 'అంతరాత్మ సహాయంతో ప్రజలు తమకు తామే ఉద్ధరించుకోవాలి' అన్న భగవద్గీత (గీత 6-5) ప్రబోధాన్ని పాటించండి. మనకేదీ శ్రేయస్కరమో దాన్ని స్వయంగా ఎంచుకోవాలన్నది దీని భావం. ఆయా పార్టీల పాలనా ఫలితాలను బేరీజు వేసుకొని, మనకు ఏ పార్టీ పాలన శ్రేయస్కరమో దాన్ని ఎన్నుకుందాం.

# సమాజ దాస్టికాన్ని కలంతో చీల్చిన అక్షర యోధుడు గుర్రం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

సమాజ దాస్టికాన్ని కలంతో అక్షర యోధుడు గుర్రం జాషువా అంబేద్కర్ ట్రస్ట్ నిర్వాహకులు కండేళ్లి వెంకట్రావు అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్లో ఆదివారం నిర్వహించిన గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమంలో ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవయుగ కవి చక్రవర్తి, విశ్వ నరుడు కవి కోకిల, పద్మభూషణ్, బిరుదులు పొందారున్నారు. దేవుడు మాస్టారు పద్యాలు పాడు జాషువా చరిత్రను చక్కగా వివరించారు. అంబేద్కర్ ట్రస్టింగ్ నిర్వహకులు వరప్రసాద్, జింజర్ అప్పారావు మాస్టారు, భాస్కరరావు, .శ్రీనివాసరావు, నాయకులు మోర్తా శ్రీనివాసరావు, కొత్తల ఈశ్వరరావు, రావాడ త్రినాథ్, మాచిలంగా పాల్గొన్నారు.



# తగ్గిన ధరలకే విక్రయాలు జరపాలి

## - అసిస్టెంట్ కమిషనర్ పద్మవిభూషణ్

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో జీఎస్టీ పై కమర్షియల్ టాక్స్ డిప్యూటీఅసిస్టెంట్ కమిషనర్ పద్మ విభూషణ్, సిబ్బంది వ్యాపార సముదాయాలను సందర్శించారు. కొత్తగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రకారం ధరలు తగ్గించి విక్రయాలు చేయాలని అవగాహన కల్పించారు. పాలు ప్యాకెట్లను జీరో జీఎస్టీ ధర తగ్గిందని చెప్పారు పాల ఉత్పత్తులన్నీ ధరలు తగ్గాయని తగ్గినదరలకే విక్రయాలు చేయాలని సూచించారు. సబ్బులు టూత్ పేస్టులు చాక్లెట్లు తదితర వస్తువులపై కూడా జిఎస్టి ఐదు శాతానికి తగ్గిందని తగ్గినదరలతో విక్రయించాలనీ లేకుంటే జరిమానా తప్పదని హెచ్చరించారు. అన్ని రకాల గృహ ఉపకరణ వస్తువులపై కూడా ధరలు తగ్గాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి డిపార్ట్మెంట్ సిబ్బంది వెంకట్ విజయ శేఖర్ పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి వల్లే రూ.15 వేల కోట్ల నష్టం

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 28, నీలగిరి వార్త ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంభావం వల్లే తెలంగాణకు రూ.15 వేల కోట్ల నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి చేతకాని తనం, అహంభావం కారణంగా రాష్ట్రాభివృద్ధి గాడి తప్పిందని ఆయన వ్యాఖ్యానించారు. మెట్రో రైల్ ను 'ఎల్ అండ్ టి' సంస్థ కోసం తీసుకుంటామన్న రేవంత్ ప్రభుత్వ నిర్ణయం వలన రూ.15,000 కోట్ల భారం ప్రజలపై పడిందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి తన రియల్ ఎస్టేట్ అవసరాల కోసం, ఉనికిలో లేని ఫోర్త్ సిటీ వైపు మళ్లించే నెపంతో, ఏకపక్షంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో లైన్‌ను రద్దు చేశారని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ వద్ద అక్రమ కేసులు పెడతామని ఎల్ అండ్ టీ వంటి భారీ కార్పొరేట్ సంస్థను బెదిరించారని కేటీఆర్ ఆరోపించారు. ఇది కేవలం తన రాజకీయ ప్రయోజనాలు, కమీషన్ల కోసమేనని కేటీఆర్ అన్నారు. నేషనల్ టెలివిజన్ లోనే స్వయంగా ఎల్ అండ్ టీ కంపెనీ సీఎఫ్ఓను జైల్లో పెట్టాల్సిందిగా పోలీసులను కోరానని గొప్పలు చెప్పుకున్నారు. ఎల్ అండ్ టీ ప్రతిష్టను దిగజార్చి, సంస్థను నాశనం చేయడానికి ప్రయత్నించారు. అయితే, అదృష్టవశాత్తూ ఎల్ అండ్ టీ తెలంగాణ ప్రజల్లాగా చేతకాని ముఖ్యమంత్రిని భరించాల్సిన అవసరం లేకపోయింది. అందుకే వారు రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోతున్నారు. సీఎం మితిమీరిన అహంభావం, గూండాగిరి కారణంగా రాష్ట్ర పన్ను చెల్లింపుదారులపై రూ.15,000 కోట్ల అప్పు భారం పడనుందని, ప్రభుత్వ చేతకానితనం వల్లే రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోయిందని, ఆరోగ్యశ్రీ పథకం స్తంభించిందని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అటకెక్కినాయని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీ రుణాన్ని భరించేందుకు మాత్రం రేవంత్ రెడ్డికి నిధులు ఉన్నాయని కేటీఆర్ రేవంత్ సర్కారుపై తన సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం 'ఎక్స్' ఖాతాలో కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

# అంబర్‌పేటలో సీఎం రేవంత్ పర్యటన

## - ఆరు ఎస్టీపీలు ప్రారంభం

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 28, నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహానగరంలో వందశాతం మురుగు నీటిని శుద్ధి చేసే లక్ష్యంతో ఎస్టీపీలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం జీహెచ్ఎంసీ పరిధిలోని అంబర్‌పేటలో జలమండలి నిర్మించిన 6 ఎస్టీపీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అమృత్ 2.0 పథకం కింద ఔటర్‌లో మరో 39 ఎస్టీపీ ప్లాంట్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఆరు ఎస్టీపీలను 332 ఎంఎల్?డీల సామర్థ్యంతో జలమండలి నిర్మించింది. రూ.319.43 కోట్లతో 212 ఎంఎల్?డీ సామర్థ్యంతో అంబర్‌పేట ఎస్టీపీ నిర్మించారు. నగరంలో ఉత్పత్తి అయ్యే మురుగునీటిని శుద్ధి చేసేలా ప్రభుత్వం ఎస్టీపీలను నిర్మిస్తోంది. ఈ సందర్భంగా ఎస్టీపీల పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. మొత్తం 45 ఎస్టీపీల నిర్మాణానికి ప్రభుత్వం డీపీఆర్‌లు రూపొందించగా వీటిలో పూర్తయిన ఆరు ఎస్టీపీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

# శ్రీ మహా చండీ దేవిగా కనకదుర్గమ్మ పలుచోట్ల భవానీలకు నిత్య అన్నదానాలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



చోడవరం పాత బస్టాండ్ లో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేంచేసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఏడవ రోజైన ఆదివారం శ్రీ మహా చండీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. దుర్గా అమ్మవారి సహస్ర పువ్వుల తో మహా చండీ దేవిగా అలంకరణ చేసి, వేకువజాము నుండి శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, హోమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ ఉత్సవ కమిటీ తెలిపారు. మండలంలో దామునాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం, వెంకన్నపాలెం తదితర గ్రామాల్లో దుర్గా శరన్నవరాత్రుల్లో నిత్యం శ్రీ సూక్త విధానంలో భవాని భక్తులచే సామూహిక కుంకుమ పూజలు, నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన మార్కాపురం బ్రాహ్మణ విజేత లు

**మార్కాపురం సెప్టెంబర్ 28 నీలగిరి వార్తా ప్రతినిధి :**

మార్కాపురం నెహ్రూ బజార్ లోని సాయి ఫంక్షన్ హాల్ నందు ఆత్మీయ సత్కారం జరిగినది గోపాలుని హరిహర రావు గారు భరతుల శ్రీనివాస్ శాస్త్రి గారు కమలపురి శ్రీనివాసరావు ( హాట్ చిప్స్ ) సోమయాజుల సుభాశాస్త్రి బ్రదర్స్ బద్వేటి రమణారావు దూళిపాల మధుగారు వాలిచర్ల శేష సాయి బొడ్డుపల్లి గోపాలకృష్ణ మరియు మార్కాపురం పట్టణ బ్రాహ్మణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఖిలా వరంగల్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ వేడుకలు

## - సంబరాలలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

## - ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 28, నీలగిరి వార్త ప్రతినిధి**

వరంగల్ జిల్లా యంత్రాంగం, మహా నగర పాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లో ఆదివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరు కాగా, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, చామంతులతో అందంగా పేర్చి మహిళలందరితో ఒక చోట కూడి చప్పట్లతో నృత్యాలు చేస్తూ సందడి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మహిళలతో కలిసి స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పది జిల్లాల్లో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ వేడుకలు మన వరంగల్ పట్టణంలో చారిత్రక వెయ్యి స్తంభాల గుడి నుండి ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని, ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగని, ప్రకృతిని పూజించే పండుగని, భూదేవికి సమర్పించే నైవేద్యమని, ఇది తల్లి, చెల్లి, అమ్మాయిల ప్రతి మదిలో మెదిలే గౌరవానికి నిలువెత్తు గుర్తని మంత్రి అన్నారు. సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తొమ్మిది రోజులు అమ్మవారిని కొలుసుకుంటామని అన్నారు. "బతుకు చైతన్యం-బతుకమ్మ ఆరాధనం" అన్నట్లుగా, ఇది తెలంగాణ ఆడబిడ్డల గొంతులో ఊసెత్తే ఉయ్యాల పాట అన్నారు. బతుకమ్మ వెనుక సైంటిఫిక్ రీజన్ ఉందన్నారు. ఎన్నో ఔషధ గుణాలున్న బతుకమ్మ పూలతో చెరువులు శుద్ధి అవుతాయని అన్నారు. తంగేడు, గునుగు, కట్ల పూలు యాంటీ బయోటిక్. పంటలిచ్చిన చెరువులను మొక్కుకోవడం బతుకమ్మ ఆచారం. తాగునీళ్లు కూడా గతంలో చెరువులు ఇచ్చేవని అన్నారు. చెరువులకు కృతజ్ఞతా భావం తెలపడమే బతుకమ్మ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మన ఘనత ప్రపంచం మొత్తం తెలిసేలా, గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు అయ్యేలా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించబోయే బతుకమ్మ పండుగను ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మంత్రి ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బైరబోయిన ఉమా, భోగి సువర్ణ, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, పోశాల పద్మ, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా అధికారులు, తహశీల్దార్, మెప్మా సిబ్బంది, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వ్యాధులతో సతమతమవుతున్న పేద ప్రజలు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**



అహ్మద్‌గూడా డిగ్నిటీ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. బ్లాక్ నంబర్ 7 వెనుక డ్రైనేజీ వ్యవస్థ నిండిపోయి, అధికార యంత్రాంగం దీనిపై ఎలాంటి దృష్టి సారించకపోవడం దురదృష్టకరం. బ్లాక్ నంబర్ 41, 1 మరియు 2 వెనుక నిలిచిన నీరు, చెత్త చేరడం వల్ల దోమల సంఖ్య విపరీతంగా పెరిగి, డెంగూ, మలేరియా వంటి జ్వరాలు స్థానికులను వేధిస్తున్నాయి. అంతేకాకుండా, హరిదాస్‌పల్లి నుండి దమ్మాయిగూడ వెళ్లే మార్గంలో డంప్‌యార్డ్ నుండి ప్రవహించే నల్లటి నీరు రోడ్డుపై చేరుతోంది. ఈ నీటిలో వాహనాలు ప్రయాణించడం వల్ల నీళ్లు కాలిపై పడి చర్మ వ్యాధులు వస్తున్నాయి. అదే విధంగా, వాహనాల చక్రాలు నీటిలో నానడం వల్ల తుప్పు పట్టి దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో, స్థానిక అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయాలని, చెత్త సమస్యను పరిష్కరించాలని పేద ప్రజలు కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి, ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# 42శాతం రిజర్వేషన్లు బోగస్

- ఆ జీవో కోర్టులో నిల్వదు
- స్థానిక సంస్థల ఎన్నికల పై కాంగ్రెస్ డ్రామా
- కాంగ్రెస్ బోగస్ హామీల పై బాకీ కార్డులతో ప్రచారం చేస్తాం
- బీసీలకు న్యాయం జరిగేది ప్రాంతీయ పార్టీలతోనే
- ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్

**తాండూరు, సెప్టెంబర్ 28**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసాలు చేస్తుందని, రిజర్వేషన్ అంతా బోగస్ అని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీసభ్యులు శుభప్రద్ పటేల్ నిప్పులు చెరిగారు. ఆదివారం తాండూరు పట్టణంలోని నూలి శుభ ప్రద్ ట్రస్టు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక హామీ కూడా నెరవేర్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బీసీ ప్రజలను 42% రిజర్వేషన్ అని మోసం చేస్తున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ పేరిట ప్రయత్నాలు చేయడం, వద్దని కోర్టు కు వెళ్లడం సాక్షాలు ఉన్నాయని అన్నారు. గత 22 నెలల నుంచి ప్రభుత్వం ఏ ఒక్క ఎన్నికల నిర్వహించకుండా బిసి రిజర్వేషన్ సాకుతో కాలం గడిపిస్తుందని అన్నారు. తమిళనాడు రాష్ట్ర తరహాలో బీసీల రిజర్వేషన్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కానీ అవి అమలు కావడం లేదని అన్నారు. చట్టాలు కానీ జీవోలను ఎలా ఇస్తారని కోర్టు కూడా 42 %బీసీ రిజర్వేషన్ పై కోర్టు ప్రభుత్వం పై మండిపడిందని అన్నారు. బీసీల మనోభావాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కించపరుస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీల కళ నీరుగారుతోందని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి కానప్పుడు ఆయన అనుచరుడు మదవ రెడ్డి బీసీల రిజర్వేషన్ అని ఆ తర్వాతే ఆయన ద్వారానే జీవోల పై కోర్టుకు వెళ్లడం ఇందుకు సాక్ష్యమని, మాధవ రెడ్డి ఫోటోలను మీడియా ముందు ప్రవేశపెట్టాడు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇచ్చిన 42 హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదాని కొనియాడిన రాహుల్ గాంధీ ఏ ఒక్కనాడు కూడా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లపై ప్రస్తావించలేదని అన్నారు. బీసీల రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో దీని ద్వారా అర్థం అవుతుందని అన్నారు. ఢిల్లీలోఎమ్మెల్యేలు ధర్నా చేస్తే సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున్ కార్గే ప్రియాంక గాంధీ ఎవరు కూడా రాక మద్దతు తెలిపారు లేదని అన్నారు. బీసీలకు న్యాయం చేసేది ప్రాంతీయ పార్టీలే అని అది బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ స్థానిక సంస్థ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల పై కాంగ్రెస్ బాకీ హామీల కార్డుల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసి కాంగ్రెస్ మోసాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు భాను, నరేష్ గౌడ్ శ్రీధర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు మునిగిన క్యారెట్ కన్నీళ్ళతో రైతులు

**కేశవ్ పల్లి గ్రామంలో పూర్తిగా కొట్టుకుపోయిన క్యారెట్ పంట**

**లబోదిబో అంటున్నా రైతులు అంజదా 80 లక్షల క్యారెట్ పంట నష్టం**

**వెంటనే రైతులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవపేట్ మండలం**



నవపేట్ మండలంలోని పలు గ్రామాలలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు పూర్తిగా కొట్టుకుపోవడంతో దిక్కుతోచని స్థితిలో లబోదిబోమంటున్నా రైతులు అదేవిధంగా నవపేట్ మండల పరిధిలోని కేశవపల్లి గ్రామంలో నిత్యం రైతులు పంట పొలాలను నమ్ముకొని జీవనం కొనసాగిస్తుంటారు. రైతులు ప్రతిసారి ప్రతి ఒక్క రైతు క్యారెట్ పంటను అధికంగా తీస్తారు. మొన్న జిల్లాలోనే మొట్టమొదటి స్థానంలో క్యారెట్ పంటలు తీయడంలో కేశేపల్లి గ్రామం ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. గత నాలుగు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చిన్న మొక్కయిన మిగలకుండా పూర్తిగా నీళ్లలో కొట్టుకుపోయి క్యారెట్ పంట దంసమైంది దానితోపాటు టమాటా వంకాయ మొదలగు పంటలతోపాటు పత్తి కంది ఇవన్నీ మొదలగు పంటలన్నీ నీటి ప్రవాహానికి పూర్తిగా పోవడంతో ఏమి చేయాలని స్థితిలో రైతులు లబోదిబోమంటున్నారు. వర్షం నీటి ప్రవాహానికి రోడ్డుపై ప్రవహిస్తున్న నీటితోపాటు కల్వర్టు పూర్తిగా ధ్వంసమై కొట్టుకుపోవడంతో ప్రజలకు కల్వర్టు కింద ఉన్న భూములకు నీళ్లు వెళ్లడంతో పూర్తిగా పంటలు కొట్టుకుపోవడం జరిగిందని కన్నీరు మున్నీరవుతున్నారు. వెంటనే దీనిపైన తగిన చర్యలు తీసుకొని ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున పంట నష్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు రైతులు పేర్కొంటున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ చేస్తుంది

**- సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు వికారాబాద్ జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ సూచన**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తన శక్తిని ప్రదర్శించేందుకు సిద్ధమవుతోంది. ప్రజాసేవ, సమాజ అభివృద్ధి, సమాన హక్కుల కోసం పోరాటమే తమ లక్ష్యమని పార్టీ నాయకులు జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ తెలిపారు. స్థానిక సమస్యలను పరిష్కరించి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే తమ ప్రధాన ఎజెండాగా ఆయన ప్రకటించారు. "ప్రజల మద్దతుతో బీఎస్పీ విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం" అని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు

## శంకర్ పల్లీ పట్టణంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి నెల చివరి ఆదివారం మన జాతీయ పతాకం ఎగరవేయడం అనేది ఆనవాయితీగా వస్తున్నటువంటి పరంపర.

ఈ పరంపరను పురస్కరించుకొని ఈ రోజు మన చేవెళ్ల నియోజక వర్గం లోని శంకర్ పల్లీ పట్టణం చౌరస్తా వద్ద రంగా రెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు రమాకాంత్ అధ్యక్షతన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ జాతీయ పతాకాన్నీ ఎగురవేశారు.....ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, శంకర్ , శ్రీనాథ్ గౌడ్ , మైసయ్య , ఇంద్ర రెడ్డి , ప్రశాంత్ రెడ్డి , రమేష్ నాయక్ , ఈశ్వర్ నాయక్ , నవాబ్ పెట్ మండల అధ్యక్షులు వెంకటయ్య , వెంకట్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , పోలీస్ మధుసూదన్ రెడ్డి జాతీయ నాయకులు షేర్ అనంత రెడ్డి , షాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, సంతోష్ రెడ్డి , ముక్కు రవి , నరసింహ , తొంట రాంచందర్ చేవెళ్ల అధ్యక్షులు, పెంటయ్య వైస్ ప్రెసిడెంట్ ,నాజిరోదిన్ శెంకర్ పల్లి మండల అధ్యక్షులు, యాదవ్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్, చేవెళ్ల అంజి బాబు జెనరల్ సెక్రటరీ షాబాద్ జంగయ్య వైస్ ప్రెసిడెంట్ , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## బతుకమ్మ ఏర్పాటులను పరిశీలించిన నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ దేశాయిపేట లోని చిన్న వడ్డేపల్లి చెరువు, ఉర్స్ గుట్ట, హన్మకొండ పద్మాక్షి గుండం వద్ద బల్దియా ఆధ్వర్యంలో చేస్తున్న సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఆదివారం రాత్రి కమిషనర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి పరిశీలించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేసిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.కార్పొరేటర్ సురేష్ జోషి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ బల్దియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ, భవన నిర్మాణ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు శంకుస్థాపన

**- సి ఎం రేవంత్ రెడ్డి తో జ్యోతి భీమ్ భరత్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు రావిర్యాల టాటా ఇంటర్ చేంజ్ నుండి ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్డు ఆమన్గల్ వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి. లితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లి , మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కీచన్నగారి లక్ష్మారెడ్డి , ఇబ్రహీంపట్నం ఎం ఎల్ ఏ మాల్ రెడ్డి రంగా రెడ్డి తో పాటుగా కలిసి శంకుస్థాపనలో పాల్గొన్న రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ...వీరితో పాటుగా బడంగ్ పెట్ మాజీ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి , మహేశ్వరం నియోజక వర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత తదితరులు పాల్గొన్నారు



## సమాజ సేవకులకు బీజేపీ ఘన సన్మానం

**తాండూరు,సెప్టెంబర్ 28**



తాండూరులో సమాజ సేవకులకు బీజేపీ ఘన సన్మానం చేపట్టింది. బిజెపి పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో బిజెపి పార్టీ జిల్లా ఎన్నికల కన్వీనర్ , యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో తాండూరులో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన సామాజిక పెద్దలను బిజెపి నాయకులు అభినందించి వారిని శాలువా, బోకేలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్, జిల్లా ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్రావు, జిల్లా కార్యదర్శి వెంకటేష్, కో కన్వీనర్ సాయి చైతన్య, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహు శ్రీలత, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బొప్పి శ్రీహరి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు అబ్బాస్, సీనియర్ నాయకులు గాజుల శాంత్ కుమార్, మన్య నాయక్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి)

**అబ్దుల్లా పూర్ మెట్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 28)**

యాచారం మండల నానక్ నగర్ గ్రామం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బైకని వెంకటేష్ కుమారుని నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి, అదేవిధంగా ఇబ్రహీంపట్నం మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి భగీరథ్ సాగర్ నిశ్చితార్థం కార్యక్రమానికి హజరైయ్యారు.వారితో పార్టీ నాయకులు కార్యకర్తలు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం

**- స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మక చర్చలు**

**అబ్దుల్లా పూర్ మెట్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 28)**

రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య ,కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ గెలుపు లక్ష్యంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే జిల్లా ప్రజలు సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని తెలిపారు.అనంతరం, శంషాబాద్ హుడా కాలనీలో బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన "కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డు" పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్డుల ద్వారా ప్రభుత్వం ఇంకా పూర్తి చేయని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.



# మంథనిలో 7వ రోజు చండీ దేవిగా పూజలు అందుకున్న అమ్మవారు

మంథని, సెప్టెంబర్ 28 ( గోల్కొండ)

శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజున అమ్మవారు శ్రీ మహా చండీ అలంకరణలో విశేష పూజలు అందుకున్నారు. మన హిందూ పురాణాలు, హిందూ మత విశ్వాసాల ప్రకారం, రాక్షసులు ఇంద్రుడి సింహాసనాన్ని లాక్కునే సమయం వచ్చినప్పుడు, దేవతలు అందరూ ఒకచోట సమావేశమై ఆ పరమ శివుడి వద్దకు వెళ్ళి రాక్షసులు గురించి చెబుతారు. అప్పుడు పరమ శివుడు మాతృ దేవతను స్తుతించాలని కోరారు. అప్పుడు దేవతలు అందరూ కలిసి మాతృ దేవతను ఆరాధించారు. అప్పుడు మాతృ దేవత అనుగ్రహంతో తల్లి సరస్వతి దేవి, లక్ష్మీదేవి, మహాకాళి దేవి చండీ రూపాన్ని ధరించి రాక్షసులను సంహరిస్తారు. చండీ పరదేవత దుర్గాదేవి యొక్క ఒక రూపము. ఆవిడకు చండీ అని పేరు ఎందుకు వచ్చింది అనగా చండి కోపమే ఇతి చండి : ఆమె నల్లబడిన ముఖముతో చాలా కోపముగా ఉంటుంది. తల్లికి బిడ్డల మీద కోపము ఉండదు. కాలమునందు ప్రజ్వరిల్లుతున్నటువంటి అధర్మమునందు కోపము, బయటికి వస్తున్న యమధర్మరాజు యొక్క దంష్ట్రలు చూసి కోపము, లోకమును బాధపెట్టి ఆచారమును పాడు చెయ్యాలి అనుకునే దుర్బోధ చేసేవారి మీద కోపము అది భక్తులైన వాళ్ళను పాడు చేసే కోపము కాదు. దురాత్ములైన వాళ్లను పాడు చేసి సమాజమును పరిపుష్ఠము చేస్తుంది.చండీ దేవి కాళీదేవిని పోలి ఉంటుంది. ఒక్కోసారి ఆమె దయగల రూపంలో మరియు తరచుగా ఉగ్ర రూపంలో దర్శనమిస్తుంది. చండీ దేవిని దయగల రూపంలో ఉన్నప్పుడు ఉమా, గౌరీ, పార్వతి, లేదా హైమవతి, శతాక్షి, శాకంభరీ దేవి, అన్నపూర్ణ, జగన్మాత, భవాని అని పిలుస్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు ఆమె దుర్గ, కాళి మరియు శ్యామ, చండీ లేదా చండిక, భైరవి, చిన్నమాస్త మొదలైన పేర్లతో పిలువబడుతుంది. చండీదేవి యొక్క పూజ అశ్వినీ అలాగే చైత్ర మాసాల శుక్ల ప్రతిపద నుండి నవరాత్రులలో ఒక ప్రత్యేక వేడుకతో భక్తులు జరుపుకుంటారు. నవరాత్రుల మహోత్సవాలల్లో తల్లి చండీ దేవికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ప్రపంచంలోని పురణా దేవాలయాలలో చండీ దేవి ఒకటి. సప్తశతి పారాయణము చేయడము, సప్తశతితో చండి హెూమము చేయడము అందులో అమ్మవారికి హవిస్సుని ఇవ్వడము జరుగుతుంది. ఆ హవిస్సుని పొందిన తల్లి మన పట్ల అనుగ్రహమును వర్షిస్తుంది. చండీ పరదేవత అన్న పేరుతో హవిస్సులు ఇస్తారు. దుర్గాసప్తశతిలో చండీ పరదేవతకు హవిస్సు ఇచ్చి, అన్ని చోట్ల చండీ హెూమము చేసి ఈ తొమ్మిది రోజులు పారాయణ చేస్తారు.



# దక్కన్ సిమెంట్ లేబర్ కాలనీలో పోలీస్ ప్రజల భరోసా కార్యక్రమం

## - హుజూర్నగర్ సీఐ చరమంద రాజు

నీలగిరి వార్త పాలకీడు

సూర్యపేట ఎస్పీ కే.నరసింహ , సూచనల మేరకు హుజూర్ నగర్ సిఐ జి.చరమంద రాజు ఎస్సై పాలకవీడు రువ్వ కొటేశ్, ఎస్సై నేరేడుచర్ల ఎ.రవీందర్. ఎస్సై గరిడేపల్లి సిహెచ్ నరేష్ లు పోలీసు ప్రజా బరోసా కార్యక్రమము లో బాగముగా డెక్కన్ సిమెంట్ లేబర్ కాలనీ లో పోలీసు ప్రజా బరోసా కార్యక్రమము నిర్వహించనైనది. సీఐ చరమంద రాజు మాట్లాడుతు ప్రజలు చట్టాల గురించి అవగాహన కలిగిఉండాలని, పని చేసే వద్ద ఏదైనా సమస్య ఉన్న యెడల పోలీసు వారిని సంప్రదించాలని అవసరమయితే డయల్ 100 కు ఫోన్ చేసి తక్షణ న్యాయం పొందవచ్చని తెలిపినారు. ఎలాంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని, ప్రజాశాంతి కి బంగం కలిగించే విదముగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన యెడల ఊపేక్షించకుండా వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపినారు.




# చేనేత పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది

## - మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 28:

చేనేత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ రుణమాఫీ చేసింది అంటూ అసత్య ప్రచారాలు చేస్తుందని మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం విమర్శించారు. ఆదివారం గట్టుప్పల్ లో విలేకరుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంత్యుత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మా ప్రభుత్వం నేతన్నల సంక్షేమ పథకాలకు రూ.1000 కోట్లు కేటాయించాం, చేనేత కార్మికులకు రుణమాఫీ చేశాం అంటూ అసత్య ప్రచారం చేశారన్నారు.సీఎం చేనేత రుణమాఫీ ప్రకటించి ఏడాది గడిచినా రుణాలమాఫీపై మీనమేషాలు లెక్కిస్తూ, దాటవేస్తూ ప్రచారంలో మాత్రం రుణమాఫీ చేశాం అంటూ ప్రగల్భాలు, చేస్తుందన్నారు. నేటి వరకు ఏ ఒక్క చేనేత కార్మికుడి రుణాలు, సహకార సంఘాల రుణాలు మాఫీ కాలేదన్నారు. చేనేత అభయహస్తం పథకం అంటూ నేతన్న భరోసా కింద ప్రకటించిన చేనేత అభయహస్తం పథకం అంటూ నేతన్న భరోసా కింద ప్రకటించిన చేనేత కార్మికునికి రూ.18000/-, అనుబంధ కార్మికులకు రూ.6000/- నగదు జమ కాలేదన్నారు. కేవలం అవగాహన సదస్సుల పేరిట కాలయాపన చేయడం చేనేత కార్మికుల పట్ల ప్రభుత్వ నిబద్ధత ఏమిటో తెలుస్తుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన యార్న్ సబ్సిడీ 40% పథకం రద్దు, తెలంగాణ మగ్గం పథకం ప్రతి జియోటాగ్ కార్మికునికి స్టాండ్ మగ్గాలు స్కీం రద్దు చేయడం జరిగిందన్నారు.త్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా నెల నెల కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం లేదన్నారు. కేవలం కాగితాలకే పరిమితమై కార్మికులకు మాత్రం మొండిచేయి మిగిలిందని అన్నారు.మంత్రి ప్రకటించిన రూ. 1000 కోట్లు ఏ ఏ పద్దుల కింద నిధులు విడుదల చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, బీఆర్ఎస్ మర్రిగూడ మండల అధ్యక్షుడు తోటకూర శంకర్, మాజీ ఎంపిటిసి గొరిగి సత్తయ్య, అంతంపేట గ్రామ శాఖ హనుమంతు, నాయకులు పున్న కిషోర్, చిలుకూరి అంజయ్య, గంజి కృష్ణయ్య, పోరెడ్డి ముత్తిరెడ్డి, కర్నాటి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు జూలూరు పురుషోత్తం, కార్యదర్శి చిలువేరు అయోధ్య, కుకుడాల వినోద్, పున్న ఆనంద్, చెరుపల్లి రమేశ్, నరేశ్, వెంకటేశం, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.



# పట్టిక నల్ల బెల్లం పట్టివేత

దేవరకొండ నీలగిరి వార్త

ప్రొహిబిషన్ ఎక్సై స్టేషన్ దేవరకొండ సీఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు దేవరకొండ గుండ్ల పల్లి వెళ్లే దారి లో రూట్ వాచ్ చేస్తుండగా బజాజ్ ఆటో ట్రాలీ అప్పి వాహనం లో 800 kg ల పటిక, 120 కేజీలల నల్ల బెల్లం ట్రాన్స్పోర్ట్ చేస్తూ ఒక వ్యక్తి పట్టుబడినాడు. ఈ దాడుల్లోఎస్సైలు లు నరసింహ, వీర బాబు నర్సింగ రావు సిబ్బంది బి.కృష్ణ, ఎన్ కృష్ణ, ఆయుబ్ ,భాను, వేణుగోపాలరెడ్డి, పృథ్వీ,భాస్కర్, సైదులు, రాము,జబ్బార్ తదితరులు పాల్గొన్నారు



# బోనమెత్తిన శివాజీ యూత్ ద్వితీయ వార్షికోత్సవ దేవీనవరాత్రులఉత్సవాలు

## - మేళతాళాలతో పురవీధులలో ఊరేగింపు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 29

మునగాల:మండలకేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ద్వితీయవార్షికోత్సవ దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు మేళతాళాలతో మునగాల పురవీధులలో ఊరేగింపుతో స్థానికంగా ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారి కి బోనాలుసమర్పించారు.

ఈకార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీసభ్యులు కాసర్ల భారత్ కుమార్, పసుపులేటి గోపి, పత్తిపాటి గోపి, కుందూరు విజయ్, కాసర్ల వెంకట్, దండి పుల్లయ్య,వల్లోజు వెంకటకృష్ణ, వల్లోజు బాలకృష్ణ, అనంతుల సత్యం, అనంతల శీను,కుందూరు వీరభద్రం, తాటికొండ సురేష్, కుందూరు కాలేశ్వరరావు, సామాజిక కార్యకర్త గంధం సైదులు, గంధం అంకమ్మరావు భవాని మాలధారణ స్వాములు , అదిక స్థానంలో పాల్గొని విజయవంతం చేశారు.



# దేవరకొండ ఆర్టిసి డిపో ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఆర్టీసీ మహిళా ఉద్యోగులతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన ఈ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో మహిళలతో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) వెలుగు కృష్ణయ్య, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, మహిళా కండక్టర్ ఉద్యోగులు కండక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



# టీ.వై.జే.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్రావు జన్మదిన సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో పండ్లు పంపిణి

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 28

జర్నలిస్టుల హక్కుల కోసం ఎల్లపుడు పోరాడుతూ, సమాజంలో బలహీన వర్గాల వారికి న్యాయం చేయడంలో, ఎల్లప్పుడూ ముందుంటూ, ఆదర్శప్రాయుడి గా నిలిచిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా, టీ.వై.జే.ఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బంధనకంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుట్టల మధు ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఏరియా హాస్పటల్, అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీ.వై.జే.ఎఫ్ మెంబర్లు ఆరిఫ్, సతీష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సుధా మాధురి రాధా శ్రావణి స్వప్నలోకాల వజ్రోత్సవాలు మిర్యాల వారి రికాన్స్ మహెూత్సవం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 104 ఎ ఆర్ సి మిర్యాల సుధాకర్ ఆధ్వర్యంలో సుధా మాధురి రాధాశ్రావణి స్వప్న లోకాల వజ్రోత్సవాలు మిర్యాల వారి రికాన్స్ మహెూత్సవం వాసవి క్లబ్ సభ్యుల ఆనందోత్సహాల మధ్య కన్నులపండువగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రాచకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు తమ క్లబ్ ల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కొత్తగా పదిమంది సభ్యులను చేర్పించాలని ఆయన అన్నారు. వాసవి కుటుంబ సంరక్షణ పథకం, వాసవి సంకల్ప్ పథకాలను అమలు చేయాలని అలాగే నూతన సభ్యత్వాలను చేయాలని అన్నారు. డిస్ట్రిక్ట్ 104 ఎ ఆర్ సి మిరియాల సుధాకర్ ఆధ్వర్యంలో రీ కాన్ మహెూత్సవం నిర్వహించడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుల సంక్షేమ నిధికి వాసవి క్లబ్ ద్వారా రెండు కోట్ల రూపాయల విరాళము ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, సూర్యాపేట నుంచి రెండు లక్షల రూపాయలు సేకరించి విరాళాలుగా పంపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు ముందుకు వచ్చి సైనిక సంక్షేమ నిధికి విరాళాలను ప్రకటించారు. అంతకు ముందు వాసవి క్లబ్ బ్యానర్ ను తీసుకుని వచ్చి వేదిక వద్ద వుంటారు. కార్యక్రమంలో సభ్యుల చేత వాసవి మాత ప్రార్థన, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ జెండాను వాసవి జెండాను తీసుకొని వచ్చి వేదిక మీద అలంకరించారు.. ఈ కార్యక్రమంలో వుప్పల విద్యాసాగర్, ఐపీసి సభ్యులు తోట శ్యాం ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, చల్ల లక్ష్మయ్య, కలకోట లక్ష్మయ్య, చల్లా లక్ష్మీకాంత్, గుడుగుంట్ల విద్యాసాగర్, మిరియాల వెంకటేశ్వర్లు , కర్నాటి రవి, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్, పబ్బతి వేణుమాధవ్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్ గుప్తా, శ్రీరంగం రాము, తల్లాడ శ్రీనివాస్ యామా ప్రభాకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య హీరో గుడుగుంట్ల మహేష్ నటించిన సాగ్ జాంబి సినిమా పోస్టర్ ను ఆవిష్కరించారు. సినిమా దర్శకులు ఎన్ ఎన్ రాజా పాల్గొన్నారు.






# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## - సిపిఎం పార్టీజిల్లా కార్యదర్శివర్గసభ్యులుజిల్లారైతు సంఘంఅధ్యక్షులు" కామ్రేడ్ ములకలపల్లి రాములు"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 28

మునగాల: పెన్ పహాడ్ మండలం చీదెళ్లగ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల సంఘం జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం తమ్ముడు జంపాల సీతారాం వివాహ వేడుకలకు, సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు,రైతు సంఘం జిల్లాఅధ్యక్షులు కామ్రేడ్ ములకలపల్లి రాములు, సిపిఎం పార్టీ జిల్లానాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు,లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు,ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు కోట గోపి, సిపిఎం పార్టీ కోదాడ టౌన్ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, సిపిఎం పార్టీ మునగాల మండలకమిటీ సభ్యులు నందిగామ సైదులు, వధూవరులను ఆశీర్వదించారు.



# బిఎన్ఆర్ కాలనీలో కొనసాగుతున్న దుర్గామాత శరన్నవరాత్రులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని బి ఎన్ ఆర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దుర్గామాత శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం పట్టణానికి చెందిన సముద్రాల రాకేష్ అశ్రిత బాలాజీ ట్రాన్స్ పోర్ట్ సికింద్రాబాద్ నుండి దేవరకొండ వరకు వారి ఆర్థిక సహాయంతో అన్నదాతగా వ్యవహరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రుల్లో మండపం వద్ద అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు సముద్రాల రాకేష్ తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



# "నూతనంగా ఎన్నికైనబి.ఎస్.పి. పార్టీ తెలంగాణ రాష్ట్రఅధ్యక్షులు ఇబ్రహీం శేఖర్"ను కలిసిన బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 28**

మునగాల: బహుజన సమాజ్ పార్టీ తెలంగాణరాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ఇబ్రహీం శేఖర్ ను కలిసిన బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతనంగాఎన్నికైనటువంటి తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కలిసి అంబేద్కర్ ఫోటోను వారికి బహుకరించినట్టు వారు తెలిపారు, కుమారి మహాయావతి ఆదేశాలమేరకు, కాన్సిరాం గారి ఆశయ సాధన కోసం పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని నడిపించే సామర్థ్యం సత్తా ఉన్న నాయకుడు అని వారి సందర్భంగా ప్రశంసించడం జరిగింది.



# డీఎస్పీగా రావిరాల యశస్విని

## యశస్విని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ముసిని అంజన్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణానికి చెందిన రావిరాల వీరేందర్ కుమార్ సౌజన్యల కుమార్తె ఇటీవల విడుదలైన గ్రూపు వన్ ఫలితాలలో 81 ర్యాంకు సాధించి డిఎస్పీగా ఎంపికయింది. తల్లిదండ్రులు వృత్తి రీత్యా ఉపాధ్యాయులు గా కొనసాగుతున్నారు. తన కుమార్తె డిఎస్పీగా ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సన్నద్ధం అయ్యిందని తెలిపారు. డీఎస్పీగా ఎంపికైన యశస్విని పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యను అభ్యసించిందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీగా ఎన్నికైన యశస్విని మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సహంతోనే తాను విజయం సాధించానని తెలిపారు. పద్మశాలి ముద్దుబిడ్డను పట్టణానికి చెందిన ముసిని అంజన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యశస్విని కి కుటుంబ సభ్యులు బంధువులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధులతో రేణుక ఎల్లమ్మ టెంపుల్ నూతన బోర్ వెల్ భూమి పూజ

- వేములవాడ పట్టణం అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో
- ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**







భారత జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణం అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో నాంపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ టెంపుల్ నూతన బోర్ వెల్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా కేంద్రమంత్రి బండి సంజయ్ సారథ్యంలో ఈరోజు బోర్ వేయించడం జరిగిందని అన్నారు జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ రాజకీయం అనేది ఎన్నికల వరకు మాత్రమే ఎన్నికల తదనంతరం అభివృద్ధిలో అన్ని పార్టీల వారితో కలిసి పనిచేస్తామని అన్నారు వేములవాడ పట్టణానికి మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ సంటి మహేష్ రేగుల రాజ్ కుమార్ పిన్నింటి హనుమాన్లు రేగుల సంతోష్ గుడిసె మనోజ్ మెరుగు లక్ష్మన్ మైలారం శ్రీను చిక్కుడు మల్లేశం జడల నరసయ్య చిలువేరి బాబు లాలా శేఖర్ బాలరాజు చిలువేరి పర్శరాములు చిలువేరి రాజు చిలువేరి సంతోస్ చిలువేరి పర్శరాములు పోషవేణి శ్రీనివాస్ గౌడ సంఘం కుల సభ్యులు బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులు నాంపల్లి వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుర్గామాత మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు

**దేవరకొండ నీలగిరి వార్త**

విజయదశమి శరన్నవరాత్రుల్లో భాగంగా బిఎన్ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీల రవికుమార్ ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ తాళ్ల శ్రీధర్ గౌడ్, సముద్రాల రాకేష్, పానుగంటి శ్రీను, పారేపల్లి అశోక్, యాదయ్య, అరుణ్ విజయ్, బిఎన్ఆర్ కాలనీ యూత్ తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి ,సెప్టెంబర్ 28:**

బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి పార్టీ అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు అన్నారు. ఆదివారం గట్టుపల్ మండలం వెల్మకన్నెలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోయిన రైతులకు భూమికి భూమి ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. ఆనాడు చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్నప్పుడే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమవుతుందని చెప్పారు. చంద్రబాబు ఆదేశాల మేరకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని, పార్టీ బలోపేతం కోసం కోసం నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంటు మాజీ అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి, నియోజకవర్గ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య, టీడీపీ రాష్ట నాయకులు గోసుకొండ వెంకటేశం, కొలను వేణుగోపాల్ రెడ్డి, ఎండి షరీఫ్,మండల అధ్యక్షుడు గడ్డం, కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి పాషా, పెట్టుగాళ్ల ఆంజయ్య, పార్వతమ్మ , కంప శ్రీషెలం, మురళీధర్, జయేందర్ ,చింతకాయల రాజు, సూరపల్లి నరసింహ, అన్ని మండలల అధ్యక్షులు,గ్రామశాఖ అధ్యక్షులు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మానవ హక్కుల పై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలి

## వి. గోవర్ధన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ ఓ ఫౌండర్ అండ్ చైర్మన్ మొహమ్మద్ మోహినుద్దీన్ ఆదేశాల మేరకు ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి.గోవర్ధన్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం ఉద్దేశించి నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్స్ ఎంపర్మెంట్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి గోవర్ధన్ మాట్లాడుతూ పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో కూడా మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని హ్యూమన్ రైట్స్ కార్యకర్తల సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం సందీప్ రాష్ట్ర కార్యదర్శి కె.సంపత్,సంతోష్ కుమార్, బేర రాజేందర్ మేఘరాజ్, వేణు, రవివర్మ, సుబ్రహ్మణ్యం, తిరుపతి, పరమేష్, రవి తదితరులు హాజరయ్యారు.





# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ కైలాస్ శ్రీనివాసరావు

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జేపీన్ కూడలి లో శాస్త్రి ఆదర్శ సంఘం వ్యవస్థాపకులు కైలాస్ శ్రీనివాస్ రావు గారి ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్నదానం యావత్ ప్రజ లు సుఖ సంతోషాలతో ఉండాలని నవ దుర్గామాతను ప్రార్థించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో శాస్త్రి ఆదర్శ సంఘం వ్యవస్థాపకులు కైలాస్ శ్రీనివాస్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెన్సిల్వార్ శ్రీకాంత్ సంఘ అధ్యక్షులు సంఘ సభ్యులు పాల్గొన్నారు



# నేనున్నాను.... అధైర్య పడవద్దు

## రూ 50 వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పిటిసి మోతిలాల్

**నీలగిరి వార్త పాలకీడు**





నేనున్నాను... అధైర్య పడవద్దని ఓ నిరుపేద కుటుంబానికి పాలకవీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ నాయక్ భరోసా కల్పించారు. తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్న పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన దీరావత్ శిరీష నేరేడుచర్ల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శిరీష కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఇప్పటికే శక్తికి మించి వేలాది రూపాయలు ఖర్చు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యం చూపారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ తన వంతు ఆర్థిక సహకారంతో పాటుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కూడా పరిహారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక సహకారం అందించిన మాజీ జెడ్పిటిసి మోతిలాల్ కు శిరీష కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బెట్టే తండా గ్రామ శాఖ అధ్యక్షులు బండవత్ నాగేష్ నాయక్ బండవత్ శ్రీను మాలోతు శ్రీను బండవత్ కిషన్ మాలోతు నాగేశ్వరావు మాలోతు నాగు ధీరావత్ మంగ్య బండవత్ నాని డాక్టర్ సందీప్ మలోతు సందీప్ నాయక్ మలోతు ప్రసాద్ నాయక్ ధీరవత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 28**

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. 2025 -27 సంవత్సర కాలమునకు నూతన పాలకవర్గం కొనసాగనున్నది. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ను నూతన కార్యవర్గం సన్మానించారు. అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్, గోల రామ్ శేఖర్, ఉపాధ్యక్షులు, బోగబిల్లి వెంకటరమణ చౌదరి, కార్యదర్శిగా, పోలిశెట్టి ధనంజయ, కార్యదర్శి టు, గందె రాము, కోశాధికారిగా ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా గౌరీ శంకర్, నీలా పాపారావు, పోతుగంటి కృష్ణ, మలిగిరెడ్డి మాధవరెడ్డి, రాయిని శ్రీనివాస్, కొమ్మల పట్టాభిరామ్, గుంటి గోపి, ఆత్మూరి గురునాథం, గుర్రం వెంకటరత్నం, శ్రీరంగం నరసయ్య ఎన్నికైనారు





# డా.పోతుగంటి వీరాచారికి మరో జాతీయ సాహితీ కిరీటి అవార్డు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

నిరంతర సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతిపెద్ద సాహితీ సంస్థగా పేరొంది,సాహితి చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొట్ట మొదటి సాహితీ సంస్థ, నాన్ స్టాప్ కార్యక్రమాలతో 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ రికార్డు, తెలుగు రైటర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం తెలుగు సాహిత్యం, తెలుగుకళల పరిరక్షణ కోసం శ్రీ శ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతరం సాహిత్య సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహెూత్సవం -2025- సెప్టెంబర్ 28 ఆదివారం బిర్లా ఆడిటోరియంలో, గరిమెళ్ళ రాజేందర్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాదు నందు సాహితీ పట్టాభిషేక మహెూత్సవం అత్యంత వైభవంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాక కర్ణాటక, ఒరిస్సా నుండి రెండు వందల మంది కవులు,కవయిత్రులు, రచయితలు పాల్గొన్న కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త, సాహితీ రత్న డా.పోతుగంటి వీరాచారి,అక్షర సేవలను గుర్తించి, సాహిత్య సంస్కృతిక తపనను, సృజనాత్మకత ప్రతిభను గుర్తించి, తెలుగు సాహిత్యానికి చేస్తున్న అమూల్యమైన కృషికి గౌరవార్థం, జాతీయ సాహితీ కిరీటి పురస్కారాన్ని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాలేశ్వరం శంకరం, డాక్టర్ గారు ఎర్ర సతీష్ , జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం,డాక్టర్ పార్థసారథి, డేబా విజయ కుమార్ గారు చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రశంస పత్రం మెమోటో శాలువ, పూలదండతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈఅవార్డు అందజేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి. పార్థసారథి, మరియు జాతీయ, హైదరాబాద్ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు ,బంధు మిత్రులు అభినందించారు.



# ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు

## - వరయోగుల గోవిందస్వామి సంస్మరణ సభ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగర గోవిందరాజుల గుట్ట గిర్మాజీపేట ఆదివారం ఉదయం 11 గంటలకు గోవిందరాజ స్వామి గోశాల యందు ప్రముఖ స్వతంత్ర సమరయోధులు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. రిటైర్డ్ ఉపాధ్యాయులు వరయోగుల గోవిందస్వామి సంస్మరణ సభను నిర్వహించడం జరిగినది. గోవిందరాజ స్వామి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణ స్వామి నాన్నగారైన గోవిందరాజ స్వామి ధర్మకర్త ప్రముఖ స్వతంత్ర సమరయోధులు గాంధీయవాది మాజీ మంత్రి హయగ్రీవ చారి ముఖ్య అనుచరుల తన జీవితాంతం గాంధీయ సిద్ధాంతాన్ని ఆచరించిన గాంధీయవాది ప్రముఖ స్వతంత్ర సమరయోధులు శ్రీ వరయోగుల గోవిందస్వామి సంస్మరణ సభను నిర్వహించడం జరిగినది

ముఖ్య అతిథులుగా తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంక్షేమ సంస్థ స్టేట్ కమిటీజనరల్ సెక్రెటరీ గౌరవనీయులు బి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంక్షేమ సంస్థ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గౌరవనీయులు కత్తెర శాల కొమురయ్య ప్రముఖ స్వతంత్ర సమరయోధులు పెద్దమ్మ గడ్డ వాస్తవ్యులు హనుమకొండ మల్లయ్య వీరితోపాటు శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆలయ అర్చకులు జగన్నాథం వెంకటేశ్వర్లు. తాడూరి గోపి. వరయోగుల చక్రపాణి. మణికంఠ టింకు. వరయోగుల వెంకటేశ్వర్లు. కాకుష్టం సుకు చందు. లతోపాటు పెద్ద ఎత్తున అభిమానులు బంధువులు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు విచ్చేసి శ్రీ వరయోగుల గోవిందస్వామి సేవలను కొనియాడుతూ ఎంతోమందికి ఆదర్శప్రాయమైన గాంధీయ సిద్ధాంతాన్ని నమ్మి జీవితాంతం గాంధీయ సిద్ధాంతాలకు అవలంబించినటువంటి మహానుభావుడు ఎంతోమందికి విద్యాదానం చేసి సంఘంలో గౌరవమైన సమాజం కోసం పాటుపడి జీవితాంతం బడుగు



బలహీన వర్గాలకు చేయూతనందించి ఎంతోమంది భావి భారత పౌరులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దినటువంటి మహానుభావుడు అని స్వతంత్రోద్యమంలో వినలేని సేవ చేసినటువంటి వరయోగుల గోవిందస్వామి పవిత్ర ఆత్మ శాంతించాలని అతనికి స్వర్గలోక ప్రాప్తి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంఘీభావం తెలియచేస్తూ వారి కుటుంబానికి ఆ గోవిందరాజ స్వామి వారు మనో ధైర్యాన్ని కల్పించి గోవిందస్వామి లేని లోటును తీర్చాలని మనస్పూర్తిగా వేడుకుంట గోవింద స్వామి పవిత్ర ఆత్మ శాంతించాలని భగవంతుని వచ్చిన వ్యక్తులు ముఖ్య అతిథులు కోరుకోవడం జరిగినది.

# ముదిగొండ కాంగ్రెస్ నేత వీర రాఘవులకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాధ్యతలు

ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 28:

చింతకాని (ముదిగొండ) వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా అమ్మపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వడ్డెల్లి వీర రాఘవులు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నాగులవంచ గ్రామానికి చెందిన అంబటి వెంకటేశ్వరరావు కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టగా, డైరెక్టర్ల నియామకాల్లో భాగంగా వీర రాఘవులకు అవకాశం లభించింది.బాల్యం నుంచే కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న వీర రాఘవులు, గతంలో ఎంపిటిసి, గ్రామ సర్పంచ్‌గా సేవలందించారు. అధికారం ఉన్నా లేకపోయినా ఎల్లప్పుడూ కాంగ్రెస్ పక్షాన నిలిచి, పార్టీని ముందుకు నడిపించడంలో ముఖ్య భూమిక పోషించారు. డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఇతర కాంగ్రెస్ నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారికి భవాని మాతగా అలంకరణ రథోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.





వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని భవానీమాతగా అలంకరించడానికి ఆంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భవానీమాతగా ఆఅలంకరించి పూజారాధనలు జరిపారు. ఎక్కడైతే భోగముంతోందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ భోగముండదు. కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయని శాస్త్రం చెబుతున్నందున అమ్మవారిని భవానిగా అలంకరించడం జరిగింది. ఎందుకంటే అమ్మవారు శంకరుడికి భవాని రూపంలో సమస్త భోగాలనిస్తుందని శాస్త్రం చెబుతోంది. భవాని మతగా అలంకరించిన అమ్మవారిని రార్శించుకోవడం వలన సమస్త భోగాలు కలుగుతాయి. సాయంకాలం అమ్మవారికి వైభవంగా రథోత్సవం నిర్వహించారు. శరీరాన్ని రథంతో పోలుస్తారు రతసేవలో సేవింపబడుతున్న అమ్మవారి వ్రతాన్ని లాగితే ఈ జీవన రథం అనేది బాగా సాగుతుందని నమ్మకం అందుకే అనేకమంది భక్తులు పోటీపడుతూ రథాన్ని లాగారు. రేపు అమ్మవారిని సరస్వతిగా అలంకరిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు ఒక విషయాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. మూలా నక్షత్రం అక్షరాభ్యాసం పనికిరాదని, నవరాత్రులలో మూలా నక్షత్రం రోజున సరస్వతి అనుగ్రహం పొందాలని ఆ నాడు ఆక్షరాభ్యాసం జరిపుకోకూడదని, సరస్వతీ ఆరాధన జరిపి సరస్వతి అనుగ్రహం పొందడానికి మాత్రమే మూలా నక్షత్రం రోజు జరిపే పూజ ప్రధానమైనదని తెలిపారు. అలాంతరం ఒక ముహూర్తం చూసుకొని పిల్లలకు అక్షారారంభం చేయాలని తెలిపారు. మాఘ శుద్ధ పంచమిని శ్రీ పంచమి అని అంటారు. ఆనాడు అందరూ తమ పిల్లలకు అక్షరారంభం జరుపుకోవచ్చని తెలిపారు.ఈ రోజు కార్యక్రమాలకు ఉభయ దాతలుగా శ్రీ జోషుల కామేశ్వర శర్మ కిరణ్ మని దంపతులు మరియు శ్రీ బాకరాజు చంద్రశేఖర రావు రాజశ్రీ దంపతులు తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. పూజనంతరం ఉభయ దాతలకు ఆలయ ఈ.ఓ శ్రీమతి రామల సునీత వస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు.

ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దంపతులు మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ దంపతులు తదితరులు ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి శ్రీ ఓరుగంటి పూర్ణచందర్ బింగి సతీష్ పాలడుగుల ఆంజనేయులు మోత్కూరి మయూరి ఈవో శ్రీమతి రామల సునీత ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు పూర్ణకుంభం మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం స్నపన మండపంలో ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు.సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

# మల్లంపల్లి నివాసి భూమా నందినికి ప్రతిష్టాత్మక అవార్డు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన భూమా నందినికి అరుదైన అవార్డు దక్కింది. ఇటీవల యంగ్ ఛాంపియన్ అవార్డు,వరల్డ్ రికార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ సర్టిఫికేట్ ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫైన్ ఆర్ట్స్ అండ్ అవార్డ్స్ (%చీ×ఖీూూ%) నుండి అందుకున్నారు.ఈ అవార్డులు సెప్టెంబర్ 22 వ తేదీన న్యూ ఢిల్లీలోని భారత మండపం వేదికగా జరిగిన కార్యక్రమంలో నందినికి ప్రముఖులు ప్రదానం చేశారు.చిన్న వయస్సులోనే సాధించిన ఈ విజయాలు ఆమె పట్టుదల,కష్టపడి పనిచేసే నైపుణ్యం,అసాధారణ ప్రతిభకు నిదర్శనం అని తన సహచరులు అభినందించారు. దేశస్థాయిలో ఇంతటి మహెూన్నతమైన అవార్డును అందుకున్న నందినినీ నేడు బిజెపి కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ శాలువాతో సన్మానించి అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు తను ఎదిగేలా నా సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన భరోసా కల్పించారు.



# పద్మశాలి ప్రతిభ పురస్కార్ -2025 లో విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేసిన డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పద్మశాలి అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (%ూూూ%), ఉమ్మడి వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద్మశాలి ప్రతిభ పురస్కార్ -2025 మరియు పద్మశాలి ప్రముఖులకు - రిటైర్డ్ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానోత్సవం కార్యక్రమం లో పాల్గొని విద్యార్థులకు, పద్మశాలి సోదరులకు అవార్డులను ప్రధానం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అనంతరం డాక్టర్ వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ మన తెలంగాణాలో పద్మశాలిలు 3% - 25 మంది శాసనసభ్యులు ఉండాల్సిన పరిస్థితి కానీ ఇపుడు 2 మంది శాసనసభ్యులకె పరిమితం అయ్యాం అని, ఇది ఎక్కడ లోపం అని మనం లోతుగా విశ్లేషణ చెయ్యాల్సిన పరిస్థితి, ఎందుకు అంటే స్వతంత్రం వొచ్చినప్పటి నుండి వివక్ష తో బీసీ లు చేనేత కార్మికులు వెనుకబడే ఉంటున్నారు. మీరు విద్యార్థులుగా ఉన్న మీరు భవిష్యత్తు లో మంచి ఉన్నంత స్థాయి లో ఉండాలని, అలానే రాజకీయాలలో కూడా రణించి చట్ట సభలలో మన సంఖ్య పెరిగితే తప్ప మనకు న్యాయం అనేది జరగదు కాబట్టి మీరు భవి భారత పౌరులుగా ఎదిగి, ఈ దిశగా అలోచించి మీరు దేశ ప్రగతి కి భాగస్వామ్యం కావాలని మరియు చట్టసభలలో కూడా మనం వొచ్చేటట్లు ఇప్పటి నుండి ఆలోచన మలుచుకోవాలని అని డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ అధ్యక్షులు - అఖిల భారత పద్మశాలి సంఘం కందికట్ల స్వామి పోపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీమంతుల శ్రీనివాస్ , రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఈగ వెంకటేశ్వర్లు , వరంగల్ జిల్లా అధ్యక్షులు గుంది కామేశ్వర్ , ప్రతిభ పురస్కార్ కన్వీనర్ గోషికొండ సుధాకర్, కోశాధికారి భైరి శ్యామ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్ , డాక్టర్ కూరపాటి రమేష్ , డాక్టర్ శ్రీ అంబటి అజయ్ , శ్రీ ప్రెస్ క్లబ్ చైర్మన్ గడ్డం కేశవ మూర్తి పద్మశాలి ఆత్మీయ సోదరులు పాల్గొన్నారు.



# పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన యం. సాంబరెడ్డి, పి. జైపాల్, పి. లక్ష్మారెడ్డి, డి. వెంకటేశ్వర్లు, యం. సాంబయ్య, కె. వెంకన్న, డి. సమ్మిరెడ్డి, యం. లక్ష్మీ నారాయణ, పి. శ్రీనివాస్ రాజు, ఎస్. సదయ్య లు అదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.



# శ్రీ భద్రకాళి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ భద్రకాళీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవాలలో ఏడవ రోజు భవాని మాతగా అలంకరించిన భద్రకాళి అమ్మవారిని ఈరోజు సాయంకాలం దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖదర్శించుకున్నారు ఆలయానికి విచ్చేసిన మంత్రి కి దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, శ మోత్కూరు మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు ఈవో రామల సునీత అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభం మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో మంత్రి శ్రీమతి కొండా సురేఖ కి అర్చకులు వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాలయంలో నిర్వహింపబడుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులను అభినందించారు.



# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం పై ఆదివారం తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో మెరుపు దాడి చేశారు..ఈ దాడిలో నలుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3850 రూ నగదు సీజ్ చేశారు.అనంతరం వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ పేర్కొన్నారు మండలంలో అసాంఘి కార్యక్రమాలకు తావివ్వమని పేకాట, కోడిపందాలు, వ్యభిచారం నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్.ఐ రామకృష్ణ తెలిపారు మండలంలో నిరంతరం డ్రోన్ నిగా ఉంటుందని అన్నారు ఈ దాడుల్లో ఎస్.ఐ రామకృష్ణ , వారి సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# భద్రకాళి అమ్మవారి సేవలో ఏవివి.ఎన్ఎస్ఎస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేవి శరన్నవరాత్రులు సందర్భంగా వరంగల్ చారిత్రాత్మకమైన భద్రకాళి అమ్మవారి దేవాలయం యందు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈవో శ్రీమతి సునీత ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యంగా క్యూ లైన్ లో భక్తులకు నీరు చిన్న పిల్లలకు, వృద్ధులకు అమ్మవారి దర్శనంలో ఇబ్బంది కలగకుండా వాలంటీర్లు సేవ చేశారు , వీరి సేవలను దేవస్థానం ఈవో సునిత ధర్మకర్త రాములు అభినందించారు. ఈ సందర్భంగా కోడిమల శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారికి సేవ చేసే అదృష్టం మా కళాశాల ఎన్ఎస్ఎస్ వాళ్ళ లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఈ అవకాశాన్ని కలిగించిన ధర్మకర్త రాములు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాత్విక్, సాకేత్, చిరంజీవి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లాలో ఉండబడే ఆర్యవైశ్య ఆంగ్య ముత్యాలకు సన్మానం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఉండబడే ఆర్యవైశ్య ఆంగ్య ముత్యాలకు సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అయితే నితీష్ జాయింట్ కలెక్టర్గా పుల్లూరి వైష్ణవి సిటిఓ గా దేవు నూరి వైష్ణవి ఎంపీడీవో గా సెలెక్ట్ అయిన సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా దుబ్బా శ్రీనివాస్ మాట్లాడుతూ ఓసీలుగా జన్మించిన ఆర్యవైశ్యులకి ఇలాంటి ఉన్నత స్థానాలు పొందడం గర్వించదగ్గ విషయమని వారు నిరంతరం ప్రజాసేవకులై పనిచేయాలని వారి తల్లిదండ్రులను నిరంతరం గుర్తుంచుకోవాలని నిబద్ధతతో నిజాయితీగా పనిచేసి ఉన్నత స్థానాలు పొందాలని వారు వారిని సన్మానం చేసి కోరారు వీరితోపాటు గోపాలస్వామి గుడి చైర్మన్ ఇరుకుల రమేష్ ధర్మకర్తలు రజనీకాంత్ వెంకటేశ్వర్లను సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఓలం సదాశివుడు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సొల్లేటి కళావతి సేవాదళ్ గౌరవ అధ్యక్షుడు పాల మురళీధర్ పుల్లూరు రఘుబాబు అనంతుల వీరేందర్. చిన్నాల సురేష్ పబ్బతి సత్యనారాయణ సత్యనారాయణ శోభన్ మిత్తింటి శ్రీనివాస్ రాజన్న వాసుదేవ్. అంజన్న సొల్లేటి కిషన్ దేవుని శంకర్ ఐదు వీరేష్ వారి దంపతులు పాల్గొన్నారు వీరితోపాటు ఈ కార్యక్రమంలో . 200 మంది పాల్గొన్నారు.



# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యక్రమం లో పాల్గొన్న

## - డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ లోని కె వి ఎస్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు జరిగిన ఆర్.ఎస్.ఎస్. శత సంవత్సర వేడుకలు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శత సంవత్సర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మణిపూర్ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ కొత్త ప్రభాకర్ రెడ్డి కాశీబుగ్గ సంఘ చాలాక్ చామర్తి ప్రభాకర్ వక్తగా వ్యవహారించారు, వీరితో పాటు లిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్ , నాగరాజు , నోముల రతన్ ఎరుకల రఘున రెడ్డి , అల్లి అజయ్ , రాఘవ చారి , కోట సతీష్ , %ణతీ%. కటకం నరేందర్ , ముచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖిలా వరంగల్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ వేడుకలు

## మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి,

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా యంత్రాంగం, మహా నగర పాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లో ఆదివారం నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ హాజరు కాగా, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, చామంతులతో అందంగా పేర్చి మహిళలందరితో ఒక చోట కూడి చప్పట్లతో నృత్యాలు చేస్తూ సందడి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మహిళలతో కలసి స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాల్లో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఈ వేడుకలు మన వరంగల్ పట్టణంలో %-% చారిత్రక వేయ్యి స్తంభాల గుడి నుండి ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని%-%ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ, భూదేవికి సమర్పించే నైవేద్యమని,ఇది తల్లి, చెల్లి, అమ్మాయిల ప్రతి మదిలో మెదలే గౌరవానికి నిలువెత్తు గుర్తని మంత్రి అన్నారు.సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.9 రోజులు అమ్మవారిని కొలుసుకుంటామని అన్నారు. “బతుకు చైతన్యం %-% బతుకమ్మ ఆరాధనం” అన్నట్లుగా, ఇది తెలంగాణ ఆడబిడ్డల గొంతులో ఊసెత్తే ఉయ్యాల పాట అన్నారు.

బతుకమ్మ వెనక సైంటిఫిక్ రీసన్ ఉంది. ఎన్నో ఔషధ గుణాలున్న బతుకమ్మ పూలతో చెరువులు శుద్ధి అవుతాయి. తంగేడు, గునుగు, కట్ల పూలు యాంటీ బయోటిక్. పంటలిచ్చిన చెరువులను మొక్కుకోవడం బతుకమ్మ ఆచారం. తాగునీళ్లు కూడా గతంలో చెరువులు ఇచ్చేవి. చెరువులకు కృతజ్ఞతా భావం తెలపడమే బతుకమ్మ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.మన ఘనత ప్రపంచం మొత్తం తెలిసేలా, గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో నమోదు అయ్యేలా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించబోయే బతుకమ్మ పండుగను ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్నామని ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రాష్ట్రంలో మహిళలు, రైతులు బాగుండాలని కోరుకుంటున్నారని, వారికి మనమందరం కృతజ్ఞతలు తెలిపాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ముఖ్యమంత్రి కి ఉండాలని, తెలంగాణ శస్యశామలంగా వెలసిల్లాలని కోరారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మంత్రి ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.బతుకమ్మ పండుగ సందర్భంగా వరంగల్ మహా నగర ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, పండుగలకు పెద్దపీట వేయడం ముదావహమని అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలందరినీ ఏకం చేసిన పండగ బతుకమ్మ అని అన్నారు.సద్దుల బతుకమ్మ ఆడుకోవడానికి మహిళలకు ఇబ్బందులు కలుగకుండా బల్దియా తరపున లైటింగ్, డస్టింగ్, బతుకమ్మ విగ్రహాలకు కలరింగ్ తదితర అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. నగర ప్రజల





సౌకర్యం కొరకు ఈ నెల 29, 30 తేదీల్లో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు బల్దియా ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ లోని 16 ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.దీనితోపాటుగా దసరా ఉత్సవాలకు కూడా ఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నామని అన్నారు.మహిళలకు ప్రకృతికు, పూలకు ముడిపడే పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక ఆడపడుచులు ఔన్నత్యానికి సూచికాని తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలు అందరూ కలసి తీరక్క పూలు బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అన్నారు.రంగురంగుల పూలతోనే బతుకమ్మను చేసుకొని గౌరమ్మను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని అన్నారు. మన పూర్వీకులు మనకు ఇచ్చే సంప్రదాయంలో పూలను చెరువులో నిమజ్జనం చేయడం వల్ల నీటిలోని కలుషితాలు పోయి శు భ్రమవుతుందన్నారు.

జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా పూలను పూజించి దేవతలుగా చూసుకొని గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి కొండా సురేఖకు, మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ లకు శాలువలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బైరబోయిన ఉమా, భోగి సువర్ణ, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, పోశాల పద్మ, డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా అధికారులు, తహశీల్దార్, మెప్మా సిబ్బంది, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఎంఎ తైక్వాండో అకాడమీకి గౌరవం

## వేముల రిషితకు 3వ డాన్ బ్లాక్ బెల్ట్ కోచ్ గౌతమ్ యాదవ్ సాధనలో భాగస్వామ్యం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎస్ఎంఎ తైక్వాండో అకాడమీకి చెందిన ప్రతిభావంతురాలైన వేముల రిషిత న్యూఢిల్లీ లోని కోరియన్ కల్చరల్ సెంటర్లో కుక్కీవాన్ ఇండియా నార్త్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 26 నుండి 28 సెప్టెంబర్ 2025 వరకు నిర్వహించిన కుక్కీవాన్ హై డాన్ ట్రైనింగ్ సెమినార్ పరీక్ష లో పాల్గొని 3వ డాన్ బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్ సాధించింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎ తైక్వాండో అకాడమీ చీఫ్ కోచ్ గౌతమ్ యాదవ్ కూడా ఆమెతో కలిసి సాధనలో పాల్గొన్నారు దీని వల్ల రిషిత గారు మరింత నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడింది.ఈ గౌరవనీయమైన డాన్ సర్టిఫికేట్ను ప్రముఖ తైక్వాండో గ్రాండ్ మాస్టర్లు గ్రాండ్ మాస్టర్ సియోంగ్ రాన్ సోయెల్లి, డా. జోసెఫ్ లీ చైర్మన్, కుక్కీవాన్ ఇండియా, గ్రాండ్ మాస్టర్ జిమ్మీచే ప్రదానం చేయడం జరిగింది.తైక్వాండోలో ఉన్నత స్థాయికి చేరిన వేముల రిషిత భవిష్యత్తులో మరిన్ని మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది. కోచ్ గౌతమ్ యాదవ్ మార్గదర్శకత్వం ప్రోత్సాహంతో ఆమె విజయాన్ని సాధించగలిగారు.



# బీసీలకు న్యాయం చేస్తోన్న కాంగ్రెస్ పార్టీ

## వట్టికూటి సైదులు గౌడ్

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 28:



ఇచ్చిన మాట తప్పని పార్టీగా కాంగ్రెస్ మరోసారి బహుజన వర్గాల నమ్మకాన్ని గెలుచుకుంది. బీసీలకు జనాభా ప్రాతిపదికగా హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, జడ్పీ చైర్మన్ పదవులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ పదవులలో బీసీలకు అధిక శాతం కేటాయించింది.బీసీలకు రాజ్యాధికారాన్ని అందించే దిశగా కాంగ్రెస్ పార్టీ వేస్తున్న అడుగులు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుకి బహుజన వర్గాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు వట్టికూటి సైదులు గౌడ్ మాట్లాడుతూ, “బీసీ జనాభాకు తగ్గట్టుగా హక్కులు కల్పించిన కాంగ్రెస్ పార్టీ నిజంగా ఇచ్చిన మాట తప్పదనే నమ్మకాన్ని నిలబెట్టింది. ఇది చరిత్రాత్మక నిర్ణయం” అని అన్నారు.

# వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా గోవర్ధన్

## ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల డీలర్లు

## నూతన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపిన మండల డీలర్లు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గజ్జి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మేరకు ఆదివారం వరంగల్ నగరంలోని కొత్తవాడ విన్నర్ వీల్ క్లబ్లో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మొత్తం 85 మంది రేషన్ డీలర్ల గాను 67 మంది హాజరైనట్లు సంఘం ఎన్నికల నిర్వహకులు తెలిపారు.పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన గజ్జి గోవర్ధన్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అందరం సమిష్టిగా ఉండి రేషన్ డీలర్ల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు అందరూ ఐకమత్యంతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష కార్యదర్శులను డీలర్లు అందరూ సన్మానించు శుభాకాంక్షలు తెలిపారు .ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి చెట్టిపల్లి దామోదర్, కిలా వరంగల్ మండలము అధ్యక్షులు కార్యదర్శి మందా భారతీ రామచందర్, మంద వాని మహేందర్, మరియు గుడిబోయిన గోపాలరావు, మాడిశెట్టి కొమురయ్య , బండి లక్ష్మణ్ , బసవరాజు సాంబయ్య, లెక్కర్స్ రాజకుమార్, షబ్బీర్, భద్రయ్య, బసవరాజు రమేషు, ఏకదర్శిని ,,మంద శీను, లయన్స్ అప్ప రాజు, చంద్రమోహన్ ,సత్యనారాయణ, పుల్ల కుమార్ , సాగర్ ధర్మారావు లలిత్ ఆనంద్ రావు సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ షోలకు అనుమతులు ఇవ్వద్దు

## వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నేడు తమిళనాడు రాష్ట్రంలో కరూర్ రోడ్ షోలో తొక్కిసులాటలో అమాయక ప్రజలు చిన్న పిల్లలతో సహా 39 మంది మరణించారు రాజనాల విన్నపం రాజకీయ పార్టీలకు బహిరంగ సభలు రోడ్డు షోలు సినీ పరిశ్రమ బహిరంగ షోలు సభలు గానీ రోడ షోలు గాని పెట్టద్దని కేంద్ర హెూం శాఖకు సుప్రీంకోర్టుకు కోరారు ఈ రోడ్ షోలు వల్ల ప్రజలకు వచ్చేది ఏమీ లేదు ఇబ్బందులు తప్ప దీనివల్ల అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి రాష్ట్ర పార్టీలకు సినీ పరిశ్రమలకు తక్షణమే రోడ్ షోలు నిలిపివేయాలని రాజనాల శ్రీహరి విన్నపం.

# నిజామాబాద్ అర్బన్ క్యాంప్ కార్యాలయంలో ప్రధాని మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే

స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం - స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహిద్దాం

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 126వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంఠేశ్వర్ మండల బిజెపి నాయకులతో కలిసి అర్బన్ ఎమ్మెల్యేధన్ పాల్ సూర్యనారాయణ వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతీనీ ఉద్దేశించి గొప్ప సందేశంతో పాటు ముఖ్యమైన అంశాలను ప్రస్థావించడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరు స్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని మాన్ కీ బాత్ వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా నినాదంతో దేశియా ఉత్పత్తులను ప్రోత్సాహిస్తూ సహకారం అందించడం జరుగుతుంది అన్నారు. భారతీయ మహిళలు తమ నారీ శక్తితో వివిధ రంగాలలో చూపిస్తున్న ప్రతిభను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునేల ఎదగడం గర్వకారణం అన్నారు. నావి, ఎయిర్, రక్షణ,రంగాలతో పాటు గ్రామీణ స్థాయి మహిళలు సైతం చిన్న, చిన్న కుటీర పరిశ్రమలతో అభివృద్ధిని సాధిస్తున్నారని తెలియజేసారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా %=బా% చేసిన సేవలను ప్రధాని గుర్తు చేయడం జరిగిందని అన్నారు. డా. కేశవ బలిరామ్ హెగ్డేవర్,గురూజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు ఆకాంక్షాలకు అనుగుణంగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయంసేవకులు పని చేయడం జరుగుతుందని అన్నారు. హిందువుల



ఆరాధ్య దైవం శ్రీరాముని చరిత్రను ఆయన గొప్పతనాన్ని వాల్మీకి రాసిన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అయోధ్య రామ మందిర పునః నిర్మాణంతో హిందువులు చిరకాల స్వప్నం నెరవేరిందని గుర్తు చేసారు. దేవి నవరాత్రులు, దీపావళి కానుకగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గొప్ప బహుమతిగా జీఎస్టీ తగ్గింపులు చేసారని అన్నారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరటను ఇచ్చే విదంగా ఉందని అన్నారు. ప్రముఖ లలిత కళ రంగాలలో పేరు పొందిన వారికీ ప్రోత్సాహంగా పద్మశ్రీతో గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రముఖ గాయిని లత మంగేష్ కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా సెక్రెటరీ జ్యోతి, మండల అధ్యక్షులు శక్తి కేంద్ర చార్జిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడవరోజు శ్రీ మహాచండి దేవి అలంకరణ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**



అస్మత్ గురువరేణ్యులు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతో తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన అమ్మలగన్నమాయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ మహాకాళీ శ్రీ మహాలక్ష్మీ స్వరూపిణీ శ్రీ భవానీ (భువనేశ్వరి) అమ్మవారి శరన్నవరాత్రఉత్సవములను పురస్కరించుకొని ఈ రోజు భవానీ అమ్మవారు శ్రీ మహా చండీ దేవి స్వరూపములో అలంకృతురాలైన్నారు. కూష్మాండా మహాదేవిగా పూజలందుకొని భక్తులను అనుగ్రహిస్తున్న జగన్మాతను దర్శించి అనుగ్రహాశీస్సులు పొందారు. మహిళలు పూజకార్యక్రమంనిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలనుస్వీకరించారు. (ప్రధాన అర్చకులు)యజ్ఞం సంపత్కుమార శర్మఆలయ కమిటి :.సుతారి అంజయ్య (అధ్యక్షులు) బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)బెల్దె విశ్వనాథం (కోశాధికారి)కార్యవర్గ సభ్యులుశ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము, పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),మరియు పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు కామారెడ్డి పట్టణ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా చేసే ఎన్నిక ఇది

ప్రతి ఒక్కరు బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలి

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలు అయిన జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ లు ఖరారు అయిన నేపథ్యంలో రాబోయే ఎన్నికల సన్నద్ధత పై బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా పదదికారుల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకుల నుండి జిల్లా మండల, బూత్ స్థాయి నాయకుల వరకు ప్రతి బీజేపీ కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా చేసే ఎన్నికలు కాబట్టి పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గెలిపించుకోవాలని, ప్రతి ఒక్కరు బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలనీ అన్నారు.



# రేణుకా దేవి మందిరంలో నవరాత్రి ఉత్సవాలు

- ఏడవ రోజు లక్ష్మీదేవి గా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రేణుకా దేవి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్ లో గల రేణుక మాత ఆలయంలో ఏడవ రోజు శ్రీ రేణుకా దవి లక్ష్మీదేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆదివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ అర్చన లో పాల్గొన్నారు. కుంకుమ అర్చన అనంతరము రేణుక మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో గౌడ మహిళలు బతుకమ్మ ఆడుతూ అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు గోపి గౌడ్, ఉపాధ్యక్షుడు రెడ్డిపేట వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అబ్బ గోని రమేష్ గౌడ్, సహాయ కార్యదర్శి తులసి రామ్ గౌడ్, కోశాధికారి బొంపల్లి ప్రవీణ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు సాయి చరణ్ గౌడ్, బొంపల్లి మహేష్ గౌడ్, కళాలి ప్రవీణ్ గౌడ్, పెరుమండ్ల అనిల్ గౌడ్, మోతే చింటూ, రెడ్డి పేట రామచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తొగరి కరుణాకర్

- కల్తీ వస్తువులపై పోరాటం చేస్తాం..
- ప్రజలకు నాణ్యమైన సరుకులనే అందజేయాలి
- రాష్ట్ర స్థాయి, జిల్లా కమిటీలు త్వరలో నియామకం చేస్తాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వ్యాపారస్తులు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులే అమ్మాలని, కల్తీ సరుకులు అమ్మి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే ఊరుకునేది లేదని వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున వేములవాడ కేంద్రంగా అడహాక్ కమిటీ సభ్యులు కలిసి తొగరి కరుణాకర్ ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్లు, బట్టల దుకాణాలు, వాహనాల షో రూమ్ లు, ఇతరత్రా వ్యాపారాలు చేసేవారు ఆఫర్ల పేరుతో ప్రజలకు కల్తీ వస్తువులు అమ్ముతున్నారని, డిస్కౌంట్లు ఇస్తున్నామని ప్రజలను దోచుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్ లపై, బట్టల దుకాణాలపై వినియోగదారుల ఫోరంలో కేసులు వేయడం జరుగుతుందనీ తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జిల్లా కమిటీలు, నియోజకవర్గ స్థాయిలో కమిటీల నియామకాలు చేస్తామని పేర్కొన్నారు. కొందరు వ్యాపారులు ఆఫర్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, కొద్దిరోజుల్లోనే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ సభ్యులను ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సయ్యద్ షబ్బీర్, మహమ్మద్ అబ్దుల్ సలీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిమ్మశెట్టి రాజు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలుగా కనికరపు శ్రీనివాస్, పంపరి నాగరాజు, కోశాధికారిగా నందగిరి చంద్రశేఖర్, న్యాయ సలహాదారులుగా మారుపాక నాగార్జున, ముత్యం రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామతీర్థం కృష్ణవేణి, చింత పూర్ణిమ దేవి, గుడిసె ప్రవీణ్, లను అధ్యక్షులు కరుణాకర్ నియమించారు. సామజిక కార్యకర్తలు, సమాజసేవ చేయాలనుకునే యువతి యువకులు మా వినియోగదారుల సంక్షేమ సంఘంలో చేరాలని పిలుపునిచ్చారు

# సమావేశమైన దుర్గాదేవి మండప నిర్వహాకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

దుర్గమాత నవరాత్రుల సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సుమారు 11 అమ్మవారి మండపాల స్వాములు ఈరోజు సమావేశం జరిపి ఎల్లారెడ్డి పురోహితులు చెప్పిన విధంగా 3-10-25 తేదీన అనగా శుక్రవారం రోజు అమ్మవారి శోభాయాత్ర నిర్వహించాలని శనివారం ఉదయం లోపు నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయాలని అన్ని మండపాల నిర్వాహకులకు తెలియజేయునైనది ఇట్టి విషయంలో ప్రతి ఒక్కరూ తప్పకుండా సహకరించాలని కోరుకుంటున్నాము ఇట్టి సమావేశంలో ప్యాలాల రాములు పిన్నూరి రమేష్ శంభు తులసీదాస్ , శివప్రసాద్, సోమయాజుల సాయి, ఓలపు సాయి ,భరత్, భాను ప్రసాద్, ఫణింద్ర ప్రసాద్ ,కుక్కల ప్రశాంత్ పాల్గొన్నారు



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కోర్టు అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గుడిసె సదానందంని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సన్మానించడం జరిగింది, వీరి వెంట మాజీ సర్పంచ్ మ్యకల శ్రీనివాస్, గుడిసె అనిల్, అయిత వెంకన్న, సంతోష్ రెడ్డి,వనపర్తి పర్శరాములు,జనార్ధన్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజి రెడ్డి, వికుర్తి సాయి, కొమురయ్య,రామచంద్రం, మహేందర్,మనోజ్,జగదీష్, వెంకటేష్ స్వామిరెడ్డి బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు



# ముంపుకు గురైన పంటలను పరిశీలించిన ఆర్డీవో

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మంజీరా నది వరదలతో పాటు, నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో ముంపుకు గురైన పంటలను ఆదివారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పరిశీలించారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని మంజీరా నది పరివాహక ప్రాంత గ్రామాల్లో వేలాది ఎకరాల్లో పంటలు ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారు. అలాగే గత మూడు రోజులుగా మంజీరా నది ఉదృత్తితో పాటు నిజాం సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో పంటలు మళ్లీ ముంపుకు గురయ్యాయి. దీంతో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి మండలంలోని తాండూర్, వెంకంపల్లి గ్రామాలలో పర్యటించి ముంపుకు గురైన పంటలను పరిశీలించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో భారీ స్థాయిలో పంటలు నీటి ముంపుకు గురవడంతో జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ ఈ, నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి పారుదల శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రాజెక్టు నుండి దిగువకు ఎగువ మొత్తంలో నీటిని విడుదల చేయాలని సూచించారు. మండలంలో మంజీరా నది వరద నీటితో మంజీరా నది వరద నీటితో ముంపుకు గురై నష్టపోయిన పంటల వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఆర్డీవో పార్థ సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, మాజీ ఎంపీపీ దివిటి రాజ్ దాస్, తాండూర్, వెంకంపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిలో ఘనంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి
- మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**



స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్ గారి జన్మదిన వేడుకలు ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి, సంతోష్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువతను ఏకం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలపై నడిపిస్తున్న సంతోష్ నాయక్ సేవా తపన అభినందనీయం అని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్మోహన్ స్ఫూర్తితో సంతోష్ నాయక్ యువతలో చైతన్యం రేకెత్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కీలకంగా కృషి చేస్తున్నారు. ఆయన తపన, ప్రజాసేవా దృక్పథం యువతకు ఆదర్శం అని ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజార్ ఖాద్రి, వెల్లుట్ల సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీల రవి, తిమ్మాపూర్ తండా అధ్యక్షుడు ప్రకాశ్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకరయ్య తదితరులు పాల్గొని సంతోష్ నాయక్ కు శుభాకాంక్షలు అందజేశారు.

# నిజాంసాగర్ కు పోటెత్తుతున్న వరద

- ఉగ్రరూపం దాల్చిన గోదావరి.
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నెలరోజుల నుంచి ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రాన్ని అతలకుతులం చేస్తుంది. ఇప్పటికే హైదరాబాద్ నగరం మూసి నది ముంచేసింది . వేలాది ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటికే వెయ్యి మద్దికి పైగా పునరావస కేంద్రాలకు తరలించారు. ఒకపక్క భాగ్యనగరం మూసి నదితో ముంచేతడంతో, హైదరాబాద్ నగర వాసులకు కంటిమీద నిద్ర లేకుండా చేస్తుంది. ఎప్పుడు ఏలాంటి ఉపద్రవం వస్తుందని నగరవాసులు అల్లాడిపోతున్నారు. ఇది ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలోని జలాశయాలు అన్ని నిండు కుండల మారి ఉధృతంగా నీటిని దిగువకు నీటిని విడుదల చేయడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మంజీరా నది, గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. ఎగువనున్న సింగూర్ ప్రాజెక్టు నుంచి లక్షకు పైగా క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ వరద అంత నిజాంసాగర్ ప్రాజెక్టులోకి చేరుతుంది. దీంతోపాటు పోచారం ప్రాజెక్టు వరద ఉధృతి పెరిగింది. దీనివల్ల నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి ఆదివారం 1,30,000 క్యూసెక్కుల నీరు చేరుతుంది. 21 గేట్లు ఎత్తివేసి 1,50,000 నీటిని క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు. ఒకవైపు కౌలాస్ ప్రాజెక్ట్, మరొకవైపు నల్లవాగు, ఇంకొక వైపు నుండి ప్రాజెక్టు, మరో యొక్క వైపు చెరువుల అలుగులు వాగులు వంకలు నీరు అంతా మంజీరా నదిలో చేరడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. మంజీగా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం ఉండాలంటూ అధికార యంత్రాంగం ఆదేశాలు జారిచేసింది. ఎప్పటికప్పుడు మంజీరా నది ఉధృతిని అధికారులు తెలుసుకుంటూ ప్రజల్ని అప్రమత్రం చేస్తున్నారు. మంజీరా నది పొంగిపొర్లుతూ నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరిలోకి చేరడంతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. అంతరాష్ట్ర బ్రిడ్జిపై నుంచి గోదావరి నది పొంగి పొర్లడంతో, పరివాహక ప్రాంతంలో వేలాదిఎకరాల్లో పంట నీట మునిగింది, నిర్మల్ జిల్లా బాసర లో వెలసిన సరస్వతి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతుండగా, సరస్వతి ఆలయానికి సమీపంలో ఉన్న గోదావరి నది ఉగ్ర రూపం దాల్చడంతో, సరస్వతి ఆలయానికి భక్తుల రాక తగ్గిపోయింది. వాణిజ్య సముదాయాలను ఖాళీ చేయించారు, లాడ్జిలను ఖాళీ చేయించి. భక్తులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బీర్కూర్ శివారులోని పీర్ల వాగు పొంగి పడడంతో, రాకపోకలను పోలీసు యంత్రాంగం నిషేధించింది.





## మహిళను బెదిరించి దొంగతనం చేసిన కేసు ను చేదించిన పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాన్సువాడ పిఎస్ పరిధిలో మహిళపై బెదిరింపు దొంగతనం కేసు చేదన.
మహిళను బెదిరించి డబ్బు, బంగారం, ఫోన్ దోచుకున్న నిందితుడు, దొంగ సొత్తు కొన్న వ్యక్తులను అరెస్టు మరియు రిమాండ్ కు తరలించారనీ బాన్సువాడ డి.ఎస్.పి బి .విట్టల్ రెడ్డి వెల్లడి. తేదీ 19.09.2025 సాయంత్రం 7 గంటల సమయంలో, మేడిపల్లి లక్ష్మి (49సం., %=/శీ%: తెల్గాపూర్, నిజాంసాగర్)ను నిందితుడు నీరడి సాయిలు (%=/శీ%: కొండాపూర్) పోచమ్మగల్లీ వద్దకు పిలిపించి, బెదిరించి, ఆమె వద్ద ఉన్న ?50,000 నగదు, ్తుల బంగారు హారం, సెల్‌ఫోన్ దోచుకున్నాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు బాన్సువాడ పోలీసులు క్రైమ్ నం. 351/2025, %ఖ/హ% 308(5) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, డీఎస్పీ బాన్సువాడ పర్యవేక్షణలో బాన్సువాడ ఎస్ హెచ్ ఓ అశోక్ సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరా ఆధారాలు ఉపయోగించి నిందితుడు తాడుకోల్ చౌరస్తా, బాన్సువాడ వద్ద పట్టుకున్నారు. విచారణలో నిందితుడు దొంగిలించిన బంగారు హారం బుర్ర వెంకటరమణ కు అమ్మినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం అతని నుంచి 11 గ్రాముల బంగారు గుండ్ల హారం స్వాధీనం చేయబడింది.

**స్వాధీనం చేసిన వస్తువులు:**

11 గ్రాముల బంగారు గుండ్ల హారం ఒక సెల్‌ఫోన్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో తక్కువ సమయంలో నిందితులను పట్టుకుని, దొంగ సొత్తు రికవరీ చేసినందుకు డీఎస్పీ బాన్సువాడ, ఎస్ హెచ్ ఓ అశోక్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు.



## బాధితుల కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మనోహర్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గంలోని చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చింతపంటి రామస్వామి తల్లి గారైన "చింతపంటి మల్లవ్వ" వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో మరణించిన "మందల నర్సింహా రెడ్డి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ ఏంపీపీ చిలుక పెంటయ్య మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు బైరగోని రమేష్,బద్దం బాపురెడ్డి, బద్దం అనంత రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి ప్రశాంత్, గుడిసె దేవరాజు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మంద శ్రీనివాస్ గౌడ్ ,గుడిసె సుదర్శన్ మంద శ్రీనివాస్,కాసారపు గోపి తదితరులు పాల్గొన్నారు.





## ఊనకట్ల సొసైటీ మహాజన సభ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మండలం ఉనగట్ల విశాల సహకార పరపతి సంఘం మహాజన సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు సొసైటీ ప్రాంగణంలో జరుగుతుందని సొసైటీ చైర్మన్ బొల్లిన శివ నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు హాజరవుతారని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సొసైటీ అధ్యక్షులు బొల్లిన నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు,ప్రజలు హాజరవ్వాలని ఆయన కోరారు.



## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిన సర్పంచ్

**అల్లూరి జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి జిల్లా పాడేరు మేజర్ పంచాయతీలో సర్పంచ్ కొట్ట గుల్ళి ఉషారాణి ఆధ్వర్యంలో సుండ్రు పుట్టు గ్రామంలో 40 ఏళ్లుగా కూరుకుపోయిన కాల్వలకు మరమ్మత్తులు చేపట్టారు. గ్రామంలో సిసి రోడ్లు నిర్మిస్తున్నారు. గ్రామంలో కాలువలు సీసీ రాంపులను సర్పంచ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కోట్టగుల్లి సుబ్బారావు, రాధాకృష్ణన్ నాయుడు, దన్నేటి పాలసీ రాము, బి ధనలక్ష్మి పాల్గొన్నారు.



## సుఫల జాగృతి వ్యవస్థాపకుల 60వ జయంతోత్సవం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని అడ్డురు గ్రామంలో సుఫల జాగృతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్, జాగృతి సంస్థ మార్గదర్శకులు రైతు కంపెనీల వ్యవస్థాపకులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ కందర్ప రామకృష్ణ 60 వ జయంతి వేడుకలు సుఫల జాగృతి కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు, అందులో భాగంగా రైతుల స్ఫూర్తికి నిదర్శనంగా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రాంగణంలో స్వర్గీయ కందర్ప రామకృష్ణ విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాలతో సత్కరించి నీరాజనలు అర్పించారు, అనంతరం ఆయన సుదీర్ఘ ప్రయాణంలో చేసిన కార్యక్రమాల గురించి సభలో సభ్యులకు తెలియజేయడమైనది,కంపెనీ సీఈఓ మాట్లాడుతూ అలాగే రైతుల స్మార్ట్ బిజినెస్ కార్డ్ (ఆర్.కె) ను పాలకవర్గ సభ్యులు, అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించి ఆర్.కె (రైతు కార్ట్) రైతులకు ఎలా ఆర్థికంగా ఉపయోగపడుతుందో వివరించారు,అధికారులు, పాలకవర్గ సభ్యులు ఈ సమావేశంలో మాట్లాడారు. అనంతరం స్వర్గీయ కందర్ప రామకృష్ణ మహోన్నత ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని సభలో సభ్యులందరూ తీర్మానించుకొని, ఆయన 60వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## దుర్గమ్మ తల్లినీ దర్శించుకున్న శ్రీనివాస్ దంపతులు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చీడికాడ గ్రామం లో దేవి ఉత్సవకమిటి వారు చావిడి వద్ద శ్రీ శ్రీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన శ్రీ దుర్గమ్మ తల్లి ని మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు శ్రీనివాస్ సతీసమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సంవత్సరమంతా రాష్ట్ర ప్రజలు, మాడుగుల నియోజకవర్గప్రజలు మా గ్రామ (చీడికాడ)ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలనికోరుతూ అమ్మవారికి పూజించినట్లు ఆయన తెలిపారు.



## చండీ దేవి అలంకరణలో దుర్గా తల్లి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో పాత బస్టాండ్ ఆవరణలో వేలసి ఉన్న శ్రీ దుర్గా దేవి మందిరంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు 11 రోజుల్లో ఏడవ రోజు భాగంగా చండీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. సహస్ర పువ్వులు పూజ.అమ్మవారికి పూలతో చీర అలంకరణ.పంచామృత అభిషేకం, నీరాజనం మంత్రపుష్పం,అనంతరం చండీ దేవి హోమం. అలాగే సాయంత్రం 4 గంటలకు అమ్మవారికి వరిదుబ్బు సమర్పణ అంగరంగ వైభవంగా జరుగును. కావున భక్తులు యావన్మంది విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని కోరుచున్నాం. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాత్రి 9 గంటల నుండి దేవి ఆలయ ప్రాంగణంలో స్టేజీ పై వినోద కార్యక్రమాలు ప్రారంభమగును. నాయుడు సౌండ్ వారిచే డాన్స్ బేబీ డాన్స్ అనే కార్యక్రమం జరుగును.కావున భక్తులు యవనమంది కూడా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.




## ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మహాకవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆదివారం కొవ్వూరులో ఎల్ఐసి కూడలి లో ఉన్న గుర్రం జాషువావిగ్రహం వద్ద జయంతి వేడుకలు ముప్పిడి విజయరాం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొవ్వూరు పట్టణం లో గల వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గుఱ్ఱం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణిరామకృష్ణా, మాట్లాడుతూ కత్తికన్నా కలం గొప్పదని నటిసమజంలోపేరుకుపోయిన సామాజిక అణచివేతలపై అక్షర కొరడా ను ఝుళిపించిన మహోన్నత పండితుడిని గుర్రం జాషువా అని ఆయన సాహితీ సేవలను కొనియాడారు . బీజేపీ రాష్ట్ర నాయకులు పరిమి రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యను సంపాదించడం ద్వారా ఏ వ్యక్తి అయినా ఉన్నతశిఖరాలు అధిరోహించగలడని గుర్రం జాషువ జీవితం అందుకు నిదర్శనమని వివరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ నేటి యువతకు గుర్రం జాషువా ఆదర్శమని తన జీవితాంతం పేద బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడ్డారన్నారు కార్యక్రమ నిర్వాహకులు ముప్పిడి విజయరాం మాట్లాడుతూ గుర్రం జాషువ పుట్టింది దళిత వర్గంలో నైనా పెద్దపెద్ద ఘనాపాటిలతో కూడా సత్కారాలు పొందేంత సాహితీ సంపత్తిని సంపాదించారు అని భారతదేశ సామాజిక సాహిత్య రంగంలో జాషువా కవిత్వం ఓ చైతన్య స్ఫూర్తి అని అన్నారు. . ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చామర్తి విశ్వనాథం గుర్రం జాషువా పద్యాలను ఆలపించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుమాక జయరాజు, ముదునూరి నాగరాజు, చిట్టూరి అన్నవరం ,పిల్లలమర్రి మురళీకృష్ణ ,బోడపాటి ముత్యాలరావు, కళ్లేపల్లి ప్రభాత్, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిబాబు విగ్రహకమిటి అధ్యక్షులు వరిగేటి సుధాకర్, కొడవటి దేవా, తగరం సురేష్ కౌలురి సూర్యచంద్రం, గెడ్డం వెంకటరత్నం, కొడమంచిలి విజయకుమార్ కారుపాటి జైహింద్ ,కొప్పాక జవహర్, పాల్గొన్నారు.



## సమస్యలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

గుంతల రహదారిలో ప్రయాణాలు ఎలా చేస్తారు

మాజీ మంత్రి గుడివాడ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

కూటమి ప్రభుత్వంలో సమస్యలు తాండవిస్తున్నాయని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరంలో డిజిటల్ బుక్, క్యూఆర్ కోడ్ లాంచింగ్ కార్యక్రమానికి చోడవరం నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చోడవరం మండల నాయకులు, అరకు పాడేరు పరిశీలకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏరువాక సత్య రావు, పల్లా నర్సింగరావు, బుడ్డోడు సూర్యనారాయణ, చందు రాంబాబు, దొండ రాంబాబు, దొండ నారాయణమూర్తి, డివిఆర్, సిమ్మి నాయుడు, చోడవరం టౌన్ నాయకులు జెడ్పిటిసి మారిశెట్టి విజయ శ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసులమ్మ, జిల్లా యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ సత్య, మండల యూత్ ప్రెసిడెంట్ పల్లా ధనాజీ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ గూనురు రాజు, బొడ్డు శ్రీరామమూర్తి, ఓరుగంటి నెహ్రూ, కందర్ప శంకర్, చిటికెల నాగేష్ వార్డ్ నెంబర్, ఎంపీటీసీ అరుణ, బైన ఈశ్వరరావు, వర్జుల ప్రకాష్, బొగ్గు శ్యామలమ్మ, అత్తిలి జగన్, హరిహర మూర్తి, జింజర్ అప్పారావు, మండల పట్టణ ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్కడుంది గుడివాడ అమర్ మాట్లాడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ చోడవరం నియోజవర్గ రోడ్లు వంతెనలు షగర్ ఫ్యాక్టరీ సమస్యలపై విమర్శల వర్షం కురిపించారు. పార్టీ నాయకులకు ఎల్లప్పుడు అండదండలుగా ఉంటానని, పార్టీ కార్యక్రమం త్వరలోనే దసరావెల్లిన వెంటనే ప్రారంభిద్దాం మనీ ఆయన చెప్పారు.

